నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
29 డిసెంబరు
2023
పేజీలు 8
## అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



# ఓడరేవు పనులు 24 నెలల్లోనే పూర్తి

**సముద్రంలో సౌత్ బ్రేక్ వాటర్ 1400 మీటర్ల కోరే లైన్ పూర్తి**

**2024 జూన్ నాటికి మొదటి బెర్త్ నిర్మాణం**

**200 ఎకరాల సాయిల్ స్టెబిలైజేషన్ పనిలో 89.4 ఎకరాలు పూర్తి: మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్: మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా పటిష్ఠంగా కొనసాగుతుందని, 30 మాసాల కాలవ్యవధిలో పూర్తి చేయాల్సిన ఓడరేవు పనులు 6 నెలల ముందుగానే 24 నెలల్లో పూర్తి చేసి కృష్ణాజిల్లా వాసులకు అప్పచెబుతామని మేఘా ఇంజినీరింగ్ , మ్యారీ టైం బోర్డు ఇంజనీర్లు ఆత్మవిశ్వాసంతో చెబుతున్నారని మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) ప్రకటించారు. గురువారం మచిలీపట్నం పోర్టు వద్ద జరిగిన పురోగతిని స్వయంగా అందరికీ వివరించేందుకు మచిలీపట్నం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పోర్టు నిర్మాణ ప్రాంతానికి ప్రెస్ టూర్‌ను శాసనసభ్యులు పేర్ని నాని ఏర్పాటు చేశారు.బెర్త్ నిర్మాణ ప్రాంతం, డ్రెడ్జింగ్ నిర్మాణ పనులు,సాయిల్ స్టెబిలైజేషన్ ఫైలింగ్ ప్రక్రియ ప్రాంతానికి తీసుకువెళ్లి సాంకేతిక సంబంధమైన ఎన్నో విషయాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ,4 బెర్తుల నిర్మాణంలో ప్రస్తుతం మొదటి బెర్తు నిర్మాణ పనులు 40 రోజుల క్రితమే ప్రారంభమైందన్నారు. సముద్రం నుండి ఓడ వచ్చిన తర్వాత, ఆ షిప్ లోని సరుకు మొత్తం బల్క్ కార్గో లేదా కంటైనర్లు నేలపై దించివేస్తారన్నారు. నేలపై వేల టన్నుల బరువు అమాంతంగా భూమిపై పడుతుందన్నారు. ఈ సమయంలో నేల కృంగిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఆ విధంగా జరగకుండా నిరోధించేందుకు సాయిల్ స్టెబిలైజేషన్ (భూమిని దృఢ పరచడం ) దీనిని ప్రీ ఫ్యాబ్రికేటెడ్ వర్టికల్ డ్రైన్ సిస్టం (పి వి డి ) సమత్వంతంగా ఎదుర్కొంటుందన్నారు అందుకు అవసరమైన పైపులను మలేషియా నుండి తీసుకువచ్చేరన్నారు. ఈ పైప్ ను 20 మీటర్ల ( 65 అడుగుల )లోతులోనికి పంపుతారని ఈ నల్లని పైప్ లోపల సన్నని గాడుల ద్వారా భూమిలో ఏమాత్రం చెమ్మ చెమర్చి ఉన్నా నీటి రూపంలో వెలుపలకు వచ్చేస్తుందన్నారు. ఈ విధానం ద్వారా భూమిపై ఎంత భారం పడినా నేల కృంగిపోయే ప్రసక్తి ఉండదని ఎమ్మెల్యే పేర్ని నాని వివరించారు. ఇక్కడ పనిచేసే ఇంజనీరింగ్ సిబ్బంది ఇప్పటివరకు 3లో...




# కౌలు రైతులకు తక్షణమే రుణాలివ్వండి

**రైతులను ఇబ్బంది పెట్టవద్దని బ్యాంకర్లను ఆదేశించిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో

కౌలు రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ కన్సల్టెటీవ్ కమిటీ మీటీంగ్ (డీసీసీ), డిస్ట్రిక్ లెవల్ రివ్యూ కమిటీ మీటింగ్ (డీఎల్ఆర్సీ) బ్యాంకర్లు, జిల్లా అధికారులతో జరిగింది. సమావేశంలో ఎజెండా అంశాలపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా పంటలు సాగు చేస్తున్నది కౌలు రైతులే అని వారికి ఇబ్బందులకు గురి చేయకుండా వారికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పంట రుణాలు విరివిగా అందించాలన్నారు. ఇప్పటి వరకు కౌలు రైతులు 7,339 మందికి కేవలం 44.90 కోట్ల రూపాయలు మాత్రమే రుణాలు అందించారన్నారు. ఇది ఇప్పటి వరకు 29 శాతమే మాత్రమే లక్ష్యం పూర్తి చేయబడిందన్నారు. రాబోయే మూడు మాసాలలో వంద శాతం 3లో...

# జనవరి నుంచి పండగలా పథకాల లబ్ధి

**వైఎస్ఆర్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.3 వేలకు పెంపు**

**వైఎస్ఆర్ ఆసరా, చేయూత పథకాల ద్వారా నాలుగో విడత ఆర్థిక సహాయం**

**జనవరి 19న వేడుకగా డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతానికి కృషి: కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

నేటి దినపత్రిక సూర్య, ఎన్టీఆర్ బ్యూరో



జనవరి 1 నుంచి ఫిబ్రవరి 14 వరకు మూడు ప్రధాన పథకాల ద్వారా అర్హులకు లబ్ధిని చేకూర్చడంతో పాటు సామాజిక న్యాయ స్ఫూర్తికి ప్రతిబింబం అయిన 125 అడుగుల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాలను పండగ వాతావరణంలో నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా కొత్త సంవత్సరంలో అమలు చేసే నాలుగు ప్రధాన కార్యక్రమాలు వైఎస్ఆర్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ. 3 వేలకు పెంపు, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాల ద్వారా చివరి విడత మొత్తం విడుదల, విజయవాడలో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణపై ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాస రావు, నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు, విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు.. వివిధ విభాగాల అధికారులతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ, వార్డు సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి వరకు తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన ప్రణాళికపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మార్గనిర్దేశనం చేసిన అనంతరం కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ. 3 వేలకు పెంచి, లబ్ధిదారులకు అందించే, అవగాహన కల్పించే కార్యక్రమాన్ని జనవరి 3లో...

# దళితులకు ఉచిత విద్యుత్తు హామీ ఏమైంది

**గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌ఛార్జి మొహమ్మద్ నసీర్**

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో



బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 53 వ డివిజన్ సంజీవయ్య నగర్ ప్రాంతంలో ఇంటిటికీ తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చే సంక్షేమ పథకాలను వివరించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చిట్టి బాబు గారు టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ దళితులకు మేనమామ అంటూ దళిత కుటుంబాలకు 200 యూనిట్ల కరెంటును ఉచితంగా ఇస్తానంటూ మాయ మాటలు చెప్పి వారి చేత ఓట్లు వేయించుకున్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఇచ్చినటువంటి 125 యూనిట్ల 3లో...

# సీఎంకు ఉత్తరాలు రాసిన అంగన్వాడీలు

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో



తమ సమస్యలు నేరుగా సీఎంకు తెలిసేలా పోస్టు కార్డుల ద్వారా ఉత్తరాలు రాసి అంగన్వాడీలు నిరసన తెలిపారు. గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట 17వ రోజు అంగన్వాడీల ధర్నా కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికేతర అంశాలను పరిష్కరించి, అన్ని సమస్యలను పరిష్కరించామని గొప్పలు చెప్పుకోవడం సరికాదని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి మనోజ అన్నారు. కనీస వేతనం అమలు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు గ్రాట్యుటీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమ్మెలో యూనియన్ నగర కార్యదర్శి రాధ, నాయకులు చినవెంకాయమ్మ, బాజీబీ, తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు





పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు మూడవరోజు గురువారం పొన్నూరు పట్టణంలో జరిగాయి. మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్ క్రీడ పోటీలను ప్రారంభించారు. వాలీబాల్, బ్యాట్మెంటన్, ఖోఖో, కబడ్డీ పోటీలలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది క్రీడా పోటీలను పర్యవేక్షించారు.



## 17వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

తాడేపల్లి మేజర్ న్యూస్ : అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు, రిటైర్డ్ బెనిఫిట్స్, పెన్షన్ మొదలైన సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె నేటికి 17 వ రోజుకు చేరుకుంది. తాడేపల్లి మండలం కేంద్రం నులకపేట తాసిల్దార్ కార్యాలయం సమ్మె శిబిరం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి సామూహికంగా పోస్టు కార్డులు వ్రాసి పంపించారు.

## సైబర్ నేరాలపై గుడ్ షెఫర్డ్స్ సంస్థ అవగాహన



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జరుగుతున్న సైబర్ నేరాలపై గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు బుధవారం రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం అనంత వరం గ్రామంలో జడ్పీ హైస్కూల్ నందు గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైబర్ నాలెడ్జ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు కమ్యూనిటీ ఫెసిలిటేటర్ అయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నాలెడ్జ్ గురించి అలాగే సైబర్ దాడుల గురించి వాటి రక్షణ మార్గాల పై బాల బాలికలందరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. సోషల్ మీడియా వాడే ప్రతి విద్యార్థి కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు. ముఖ్యంగా బాలికలు తమ ఫోటోలను సోషల్ మీడియాలో అప్లోడ్ చేయకపోవడమే శ్రేయస్కరం కాదు అని తెలియజేశారు. ఒకవేళ ఎవరైనా సైబర్ దాడికి గనక గురి అయిన ఎడల వెంటనే సైబర్ క్రైమ్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 వెంటనే ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, స్కూలు యాజమాన్యం మరియు గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిబ్బంది పాల్గొన్నారు

# మంగళగిరి పట్టణ చిరు వ్యాపారులకు చేయూత

మంగళగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మైనార్టీ నాయకులు షేక్ హుస్సేన్ సంయుక్త సహకారంతో మంగళగిరి పట్టణంలోని 23 మంది చిరువ్యాపారులకు చేయూతనందించారు. మంగళగిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద 10 మందికి తోపుడు బండ్లు, 5 మందికి టిఫిన్ బండ్లు, 4 గురు కార్మికులకు ఫొట్ ఫామ్ రిక్షాలు, ఇద్దరికి వెల్డింగ్ మిషన్లు, ఒక్కరికి సోడా బండి, మరొకరికి బడ్డీ కొట్టు పంపిణీ చేశారు. స్థానిక టీడీపీ నాయకులు గురువారం ఈ బళ్లను లబ్ధిదారులకు అందజేశారు. బళ్లు, వెల్డింగ్ మిషన్లు, ఫొట్ ఫామ్ రిక్షాలు, బడ్డీ కొట్టును ఉచితంగా అందజేయడం పట్ల నారా లోకేష్, షేక్ హుస్సేన్ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేష్ సంయుక్త సహకారంతో చిరు వ్యాపారులు, కార్మికులు, పేదలకు బళ్లు అందించడం చాలా సంతోషంగా ఉందని షేక్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చిన



తరువాత పనులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పేదల జీవనోపాధి కోల్పోయేలా జగన్ ప్రభుత్వ వ్యవహరిస్తోందని విమర్శించారు. 27 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ నారా లోకేష్ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడ లేని విధంగా నారా లోకేష్ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నారా లోకేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నారా లోకేష్ స్ఫూర్తితో పలువురి జీవనోపాధికి అండగా నిలువాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న షేక్ హుస్సేన్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస రావు మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, గోవాడ దుర్గారావు వాకా మాధవ రావు, సుంకర రఘుపతిరావు, షేక్ ఇంతియాజ్, వీసా శ్రీనివాసరావు, వల్లభనేని భార్గవ్, కొత్తపల్లి శ్రీనివా సరావు, సంక బాలాజీ గుప్తా , షేక్ కరిముల్లా, పిల్లి సంపత్, తాడిగిరి సుధీర్ బాబు, షేక్ నాగూర్ (బచ్చే) గరికపాటి నరసింహారావు తోట సాంబయ్య ఈపూరి పెద్దబ్బాయి, గడదాసు రంగారావు, ఊట్ల కనక మల్లికార్జునరావు, మల్లెల రమణ, నూతలపాటి వెంకటేశ్వరరావు, చంద్రగిరి రాజు, డి నాగబాబు, బి సదా, కె లక్ష్మయ్య, కె రాయప్ప, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి నియోజకవర్గ మహిళలకు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూర్తి భరోసా కల్పిస్తున్నారని రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య పేర్కొన్నారు. స్త్రీ శక్తి ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో గురువారం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 36వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమి షన్లు పంపిణీ చేశారు. కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల జయసత్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్థిరపడితే ఆ కుటుంబం అన్నివిధాలా ప్రగతి సాధిస్తుందన్న ఆలోచనతోనే నారా లోకేష్ స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను అందజేయడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో నారా లోకేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధితో పాటు అందరికి సంక్షేమ పథకాలు విజయవంతంగా నిర్వహిస్తారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నె కుసుమ, తాడేపల్లి మండలం తెలుగు మహిళ అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన, మంగళగిరి నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి మొండితోక కళ్యాణి, మల్లిక, ట్రైనర్ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నూతక్కిలో కెఎల్‌యు రైతు అవగాహనా సదస్సు

మంగళగిరి మేజర్ న్యూస్: ఆధునిక వ్యవసాయ పద్దతులను అలవరచుకుని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ పి.రత్నప్రసాద్ అన్నారు. బుదవారం సాయంత్రం మంగళగిరి మండలంలోని నూతక్కి లో రూరల్ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో పాల్గొని ఆయన ప్రసంగించారు. 80 శాతం వ్యవసాయం పైనే ఆధారపడిన భారతదేశంలో రైతులు నష్టాలను చవిచూడవలసి రావడం దురదృష్టకరమన్నారు. నష్టాలను దాటుకుని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు వ్యవసాయ పనుల పైన అవగాహన కలిగించుకోవడం అవసరమన్నారు. వ్యవసాయ విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ



మాట్లాడుతూ వ్యవసాయాన్ని వ్యాపార రూపంగా రైతులు తమకు తాము ఒక ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా తమ కళాశాల విద్యార్థులు రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మార్కెటింగ్ పైన అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. చిరుదాన్యాలను ఉపయోగించి తయారు చేసిన వివిధ రకాల తినుబండారాల తయారీ మరి యు వాటిని విక్రయం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సదస్సు ప్రాంగణంలో వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటు చేసి నూతక్కిలోని రైతులకు రసాయనిక మందుల వాడకంపైన కూడా అవగాహన కల్పించినట్లు ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి అసిస్టెంట్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి, వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## మంగళగిరి గ్రంథాలయం లో పోటీ పరీక్షలకు అందుబాటులో పుస్తకాలు

మంగళగిరి మేజర్ న్యూస్: జిల్లా కేంద్ర గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీ లక్ష్మి చేతుల మీదగా గుంటూరు జిల్లా గ్రంధాలయ సంస్థ నందు రీడర్స్ ఆన్ డిమాండ్ పుస్తకాలను మంగళగిరి శాఖ గ్రంధాలయమునకు అందచేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారి మాట్లాడుతూ గ్రూప్ -2 పోటి పరీక్షలకి ఉపయోగపడే పుస్తకములు శాఖ గ్రంధాలయం నందు వున్నా యని చదువుకునే వారు సద్వి నియోగం చేసుకోవాలి అన్నారు.

# పావన పసి బిడ్డల పండుగ సందర్భంగా రాజ వర్ధన్ నూతన వస్త్రాల బహూకరణ

తుళ్లూరు మేజర్ న్యూస్ : బోరుపాలెం గ్రామంలో ప్రతిఏటా క్రిస్మస్ అనంతరం ప్రత్యేకంగా జరిగే పావన పసిబిడ్డల పండుగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు తోకల రాజు వర్ధన్ గ్రామస్తులకు నూతన వస్త్రాలను బహూకరించారు మంగళవారం నాడు బోరుపాలెం గ్రామంలో జరిగే ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ టిడిపి నేత డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ హాజరయ్యారు ఆయన చేతుల మీదుగా వారికి నూతన వస్త్రాలను అందజేశారు ప్రతి ఏటా తన వంతుగా తోటి వారికి సహాయం చేద్దామనే దృక్పథంతోనే ఈ



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తోకల రాజ వర్ధన్ తెలిపారు తెనాలిలో ప్రముఖ విద్యా సంస్థ సెయింట్ జాన్స్ విద్యాసంస్థల అధినేత సూరజ్ మోహన్, సీఐ అద్దెపల్లి గణపతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మన గ్రామస్తులకు సహాయం చేసే మంచి మనసున్న మనిషిని భగవంతుడు మరింత సహాయం చేసే విధంగా ఆయనకు ఆయురారోగ్యాలను అష్టైశ్వర్యాలను కలుగజేయాలని దేవదేవుడైన క్రీస్తుని వే డుకున్నారు

# ప్రభుత్వ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా క్యాలెండర్ -%2024 ను జిల్లా కలెక్టర్ ఎం. వేణు గోపాల్ రెడ్డి చే గురువారం ఆవిష్కరింప చేశారు.. క్యాలెండర్ నందు ఉద్యోగులకు సాధారణ సెలవులు, ఐచ్ఛిక సెలవులు పొందు. పరిచారు. ఇది ప్రభుత్వ ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లా షెకాదరి, సంయుక్త కార్యదర్శి కోటాసాహెబ్, రవికుమార్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎల్. పద్మావతి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, నగర శాఖ సంయుక్త కార్యదర్శి లీలాబాయి,, వారాహి డెంటల్ కేర్ యాజమాన్యం వారు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరులో ఘనంగా కాంగ్రెస్ 139వ ఆవిర్భావ వేడుకలు



పొన్నూరు మేజర్ న్యూస్ : భారత జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పొన్నూరు రూరల్ మండలం కసుకర్రు గ్రామంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ కాలేషా , టీం జక్కా సంయుక్త నేతృత్వంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల చిత్రపటాలకు నివాళులు అర్పించి, 138 సంవత్సరాలుగా దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పాత్రను వక్తలు కొనియాడి, పొన్నూరులో పార్టీ ఉన్నతికి కృషిచేస్తూ పరమపదించిన స్వర్గీయ జక్కా శ్రీనివాస్ సేవలను స్మరించుకోవడం జరిగింది. పార్టీ బలోపేత బలోపేతానికి కృషి చేస్తామని పలువురు పేర్కొన్నారు. అనంతరం కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జక్కా గిరీష్ నందన్, అందే దిలీప్, నసీరుద్దీన్, వీర్లాల చిట్టియ్య, అంబటి రాముడు, కూరపాటి రమేష్, దేశీబోయిన గోపి, నజీర్, రబ్బానీ, బాజీ, వెంకట్, రఫీ, షేక్ రఫీ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రాంగోపాల్ వర్మను రాష్ట్ర బహిష్కరన చేయాలి : రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో్ : వాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ వ్యాఖ్యలకు ఖండిస్తూ కుట్రపూరితంగా వైకాపాకు అనుకూలంగా ప్రతిపక్షాలను కించ పరిచే విదంగా తీస్తున్న సినిమాలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల నాయకులు, మీడియా యాజమాన్యాల పైన అక్రమ కేసులు పెట్టాలని కుట్ర పన్నడం పైన గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో రాంగోపాల్ వర్మ చిత్రపటానికి గురువారం చెప్పుల దండవేసి అరండేల్ పెట్ టిడిపి కార్యాలయం నుండి లాడ్జి సెంటర్ వరకు ఊరేగించారు. రాంగోపాల్ వర్మ అస్లీలత పోస్టర్లు దహనం చేసారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ వ్యూహం సినిమాతో సమాజంలో విద్వేషాలు రాజకీయ పార్టీల మధ్య గొడవలు సృష్టిస్తే చూస్తూ ఊరుకోమని తెలుగు దేశం జనసేన అధినాయకత్వాన్ని కించ పరిచే వ్యూహం చిత్రంలో సన్నివేశాలుంటే సినిమాను కచ్చితంగా అడ్డుకుంటామని హెచ్చరిచారు. ఒక సినిమా దర్శకుడుగా సమాజానికి ఉపయో గ పడే విధంగా సినిమాలు తెయలే గాని వ్యక్తిగత స్వలాభంకోసం వైకాపా పార్టీకు ముఖ్యమంత్రి జగన్ అడుగులకి మడుగులు వత్తేలా ఏకపక్షంగా వ్యవహరిస్తే పౌర సమాజం చూస్తా ఊరుకోదని తప్పకుండా సరైన సమాధానంతో బుద్ది చెప్తారన్నారు. రాష్ట్రంలో గడచిన నాలుగున్నరేళ్లుగా జరిగిన హింసాకాండ ,దారుణాలు హత్యలు మానభంగాల పైన ఫిర్యాదు చేయడానికి ఏరోజు నారా చంద్రబాబు గారికి పవన్ కళ్యాణ్ గారికి ప్రజాసంఘాలు అపోయింట్మెంట్ ఇవ్వని డిజిపి గారు డర్టీ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ గారికి ఎలా సమయం ఇచ్చారు. ప్రజాశాంతి కంటే అస్లీల భూతు సాహిత్యాన్ని ప్రోత్సహించే రాంగోపాల్ వర్మకు ఎందుకు అంత ప్రాముఖ్యత ఇస్తున్నారో ప్రజానీకం అడుగుతుంది. తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ రాంగో పాల్ వర్మ వ్యూహం సినిమా వెనక ఒక పెద్ద కుట్ర దాగి ఉంది ఆంధ్ర రాష్ట్రంలో టిడిపి జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలు వెళుతుండటంతో భయపడిపోయిన జగన్మోహన్ రెడ్డి రామ్ గోపాల్ వర్మ పిలిపించి కులాల మధ్య విద్వేషం నింపే విధంగా జనసేన టిడిపి కూటమి విడిపోయే విధం గా చంద్రబాబు పవన్ కళ్యాణ్ లను కించపరిచే విధంగా సినిమాను తీయడంతో దానిని బ్యాన్ చేయాలంటూ యువ నాయకుడు నారా లోకేష్ గారు కోర్టుకి వెళ్లిన విషయం తెలిసిందే దీంతో తట్టుకోలేక నారా లోకేష్ పవన్ కళ్యాణ్ చంద్రబాబులను విమర్శిస్తూ సోషల్ మీడియాలో రామ్ గోపాల్ వర్మ పోస్టులు పెట్టాడు దీనిపై జరుగుతున్న చర్చల్లో ప్రముఖ టీవీ ఛానల్ లో రామ్ గోపాల్ వర్మను విమర్శించడంతో అతను మరింతరెచిపోయి పవన్ కళ్యాణ్ చంద్రబాబులను విమర్శించడంపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజా మాస్టర్,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాస్ రావు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, అధికార ప్రతినిధి షేక్ షుకూర్,కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు, కార్యదర్శులు మాచవరపు దాసు, గుంటూరు తూర్పు తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మస్తాన్ రావ్, ఉపాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు, గుంటూరు పశ్చిమ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ ఇమ్రాన్, 48వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు చెరుకుపల్లి నాగరాజు,టిడిపి నాయకులు షేక్ సుభానీ,కొల్లా నాగుల్,నిమ్మగడ్డ రమేష్, తెలుగు యువత నాయకులు చిక్కాల శివరామ కృష్ణ,శొంఠినేని అనిల్, బుల్లా కుమార్ బాబు, శేషాద్రి సాంబ శివరావు,సింగు నాగమల్లేశ్వరావు, చింతా వినోద్, ఉపేంద్ర తథితరులు పెద్దసంఖ్యలో పాల్గన్నారు.

# పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టిన అంగన్వాడీలు



మంగళగిరిటౌన్,మేజర్ న్యూస్: అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె గురువారం నాటికి 17వ రోజుకు చేరుకుంది.సమ్మెలో భాగంగా మంగళగిరి నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరంలో అంగన్వాడీలు పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు.కనీస వేతనం 26000/-ఇవ్వాలని, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని,చివరి నెల జీతంలో సగం జీతం పెన్షన్ గా ఇవ్వాలని,తదితర డిమాండ్లతో కూడిన పోస్ట్ కార్డులతో నిరసన తెలిపారు.అనంతరం పోస్టు కార్డులతో దీక్షా శిబిరం నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి తపాలా బాక్సుల్లో ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్ట్ చేసారు.అంగన్వాడీ వర్కర్లు మాట్లాడుతూ 17 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ మంగళగిరి డివిజన్ నాయకులు కమలాకర్,అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

పొన్నూరు మేజర్ న్యూస్ : ప్రకృతి వ్యవసాయంపై ఆచార్య ఎన్జీరంగా స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోళ్ళమూడిపాడు గ్రామంలోసుస్థిరమైన ప్రకృతి వ్యవసాయం అను విషయము మీద రైతు సదస్సును గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు మండల పరిధిలోని వివిధ గ్రామముల నుండి పలువురు రైతులు పాల్గొన్నారు. రామినేని కిషోర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని నూతలపాటి సురేంద్ర బాబు , అనిల్ కుమార్ డాక్టర్ ఆదినారాయణ పుష్పగుచ్ఛము ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. అత్తలూరు ఆర్గానిక్స్ సంస్థ నూతలపాటి సురేంద్ర బాబు ఈ కార్యక్రమమునకు అధ్యక్షత వహించినారు. అత్తలూరు ఆర్గానిక్స్ సంస్థ పనిచేయు విధానము గురించి నూతలపాటి సురేంద్రబాబు , వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టరు ఆదినారాయణ రైతులకు తెలియజేయడం జరిగింది . గోళ్ళమూడిపాడు వరి పండించు రైతులు తాము కూడా వరి ప్రకృతి వ్యవసాయం చేస్తామని ముందుకు రావడంతో. వరి పంట ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేయటానికి కావలసిన ఉత్పాదక లను రైతులకు అందిస్తామని, ఆ ఉత్పత్తులను అత్తలూరు ఆర్గానిక్ సంస్థ కొనుగోలు చేస్తామని నూతలపాటి సురేంద్రబాబు పేర్కొన్నారు. వరి వ్యవసాయమునకు అవసరమైన యాంత్రికరణం యంత్రాల సేవలను రైతులకు అందిస్తామని , ప్రాణాధార



సంస్థ ప్రతినిధి పుండరీకాక్షుడు తెలిపారు. గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ గురించి ఇంటూరి శివప్రసాద్ సేంద్రీయ వ్యవసాయం గురించి రైతులకు వారు అవలంబించాల్సిన పద్ధతులను వివరించడం జరిగింది .గంగాధర్ ఉషా కిరణ్ లు తమవంతుగా రైతుల అభివృద్ధికి ఎల్లప్పుడు తోడుగా ఉంటామని తెలియజేసినారు. రైతులు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ ఆదినారాయణ జవాబులు చెప్పినారు. ఈ కార్యక్రమంలో పంగులూరి భావన్నారాయణ , రామ మహేష్ ,కామేపల్లి తిరుమల ప్రసాద్, రామ బ్రహ్మం, అప్పారావు , జానకి బాబు,కోటేశ్వరరావు ,కిరణ్ గారు, శ్రీ కుర్ర నాగేశ్వరరావు,వేముల మల్లయ్య , భవనారాయణ కే కోటేశ్వరరావు రామ్ మహేష్, జి కిరణ్, అప్పారావు గంగాధర్ రావు తదితరులు రైతులు పాల్గొన్నారు

# పేకాట రాయుళ్ల అరెస్ట్



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్: రూరల్ మండలం జగడిగుంటపాలెం గ్రామ గ్యాస్ గూడెం వెనకాల పేకాట ఆడుతున్న ఏడుగురిని తాలూకా పోలీసులు గురువారం సాయంత్రం అరెస్ట్ చేసి రూ.3200,నాలుగు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదన్నారు.ఎస్ఐ వెంట కానిస్టేబుల్స్ రాజేష్,రవి ఉన్నారు.

# అంగన్‌వాడీ డిమాండ్‌లను సానుకూలంగా పరిష్కస్తాం



## శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి సానుకూలంగా పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు వారి డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరసన దీక్షలు గురువారం 17 వ రోజుకు చేరాయి. సిడిపిఒ కార్యాలయం వద్ద నిరసన తెలియచేస్తున్న అంగన్‌వాడీల వద్దకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు వెళ్ళి మీ డిమాండ్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వద్దకు తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అయితే కేవలం నేను పోస్ట్‌మాన్ లాంటి వాడినని మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం వంటి కార్యక్రమాలు చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నుండి సానుకూల స్పందన వచ్చేలా ప్రతి సమస్యను వివరించి పరిష్కారానికి తమ సాయశక్తుల కృషి చేస్తానని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి నేటి వరకు అనేక మందికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల యోగక్షేమాలే పరమ అవధిగా జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. అంగన్‌వాడీ యూనియన్ మహిళా నేతలు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం అందిస్తే పౌష్టికాహారంతో పాటు ఆరోగ్యంగా ఉండి ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి ఒక్కరిని ఆరోగ్యంగా ఉండేలా అంగన్‌వాడీ కార్యకర్తలే చూస్తారని అంగన్‌వాడీ కార్యకర్తల ప్రధాన డిమాండ్‌లను పరిష్కరించాలని సింహాద్రిని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ మహిళా యూనియన్ నేతలు, కార్యకర్తలు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.



# అమ్రిత సాయిలో ఉచిత మెగా వైద్య శిబిరం





**కంచికచర్ల డిసెంబర్ 28 మేజర్ న్యూస్ :** మండలంలోని పరిటాల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యం లో విజయవాడ కు చెందిన ఆంధ్ర హాస్పిటల్స్, అమరావతి కంటి ఆసుపత్రి, దుహితా డెంటల్ హాస్పిటల్స్, హెచ్ సి జి కేన్సర్ హాస్పిటల్స్ విజయవాడ వారి సౌజన్యం తో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ కె. రామ్మోహన రావు తెలియ చేసారు. అమ్రిత సాయి యన్.యస్.యస్ యూనిట్ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరం లో గుండె కు సంబంధించిన సమస్యలు ఉన్న వారిని పరీక్షించి తగు సలహాలు సూచనలతో పాటు మందులను సిఫారసు చేసారు. అంతే కుండా కిడ్నీ, ఎముకలు, కంటి, దంత, కేన్సర్ మొదలగు వాటికి ఉచితం గా పరీక్షలు నిర్వహించారు. అందరికి బి.పి,



షుగరు, ఇ.సి.జి పరీక్షలను ఉచితంగా జరిపారు. ఈ సందర్భంగా సెక్రటరీ & కరస్పాండెంట్ కె.రామ్మోహన రావు మాట్లాడుతూ కంచికచర్ల, పరిటాల, గని ఆత్కూరు, కొత్త పేట గ్రామ ప్రజల తో పాటు కళాశాల సిబ్బంది కోసం ఈ వైద్య శిబిరంను ఏర్పాటు చేశామని, ఇటువంటి సేవా కార్యక్రమాలను అమ్రిత సాయి ఎల్లప్పుడూ నిర్వహిస్తూ ఉంటుందని తెలియచేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం లో మొత్తం 250 మందికి పైగా పరీక్షలు నిర్వహించినట్లు తెలియ చేసారు. ఈ వైద్య శిబిరం లో పరిసర గ్రామ ప్రజలు, కళాశాల ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, యన్.యస్.యస్ కో ఆర్డినేటర్ పి శ్రీనివాస రావు, క్యాంపస్ ఇంచార్జి టి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం.. సంక్షేమం అందించాం..





**కంచికచర్ల, డిసెంబర్ 28, మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తపేట గ్రామంలో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా గురువారం గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలు తీరుకు సంబంధించి ప్రతి ఒక్కరినీ కలిసేందుకు, వారి యోగ క్షేమాలతో పాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక ప్రయోజనాలను వివరిచేందుకే గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వారికి వివిధ పథకాల కింద అందుతున్న లబ్ధిని సవివరంగా చెప్పి, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక లబ్ధిని వినియోగించుకుని, సమాజంలో గౌరవంగా బతకాలని, అవినీతి,లంచగొండి తనంకు ఆస్కారం లేని తమ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని కోరారు. అదేవిధంగా పథకాలు అందుకున్న వారంతా వీటి అమలు వెనుక ఉన్న మంచి ఆలోచనను, సామాజిక దృక్పథం, ప్రయోజనాన్ని గుర్తించాలని విన్నవించారు. గత తెలుగుదేశ ప్రభుత్వ కాలంలో సంక్షేమ పథకాలు ఆదుకోవాలి అంటే పెత్తందారులు ఉండేవారు. మధ్యవర్తులు ఉండేవారు. ఇపుడు ఆ పరిస్థితి లేదు. ఇదీ అసలైన మార్పు అంటే.. ! బలహీనుడు, నిస్సహాయుడు దర్జాగా ఉన్నాడు. రాజ్యాంగ స్ఫూర్తి అమలులో భాగంగా సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నామన్నారు. పేద వారి కోసం అమలు చేస్తున్న పథకాలను, సంబంధిత వర్గాలు వినియోగించుకుని, సమున్నత రీతిలో సమాజంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## నోటిలో పచ్చ గడ్డి, ఖాళీ కంచాలతో వినుత్న నిరసన



**నందిగామ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యునియన్ సిఐటియు ఆధ్వర్యంలో 17వ రోజు సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కే గోపాల్, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమూల్ సైదులు సంఘీభావం తెలియజేశారు. అంగన్వాడీలు వినూత్న రూపంలో నోటిలో పచ్చ గడ్డి ఖాళీ కంచాలు గంటేలుతో దరువేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు 17 రోజుల నుండి సమ్మె చేస్తున్న సమస్యలు పరిష్కరించకుండా సమ్మె విరమించడం అంగన్వాడీలపై రాష్ట్రం మంత్రులు అధికారులు ఒత్తిడి తీసుకొస్తామన్నారు సమస్యలు అడిగి పరిష్కరించమంటే అంగన్వాడీల మీద నిర్బంధాలు ఒత్తులు తీసుకురావడం సరైనది కాదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు మంత్రులు, తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి అంగన్వాడి ఉద్యమాన్ని ఉధృతం చేయకుండా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు చందర్లపాడు కార్యదర్శి వి.ఏసోబు,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి కోల్లి సరళ,సూజత,వెంకట్రావమ్మ, వేణు, మహాలక్ష్మి, పిచ్చమ్మ, లక్ష్మి, రాణి,ఖాచ్యయిని తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వదలని దీక్షతో, రిలే నిరాహార దీక్షలు



**గన్నవరం, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు కలిగించినా తను డిమాండ్లు పరిష్కరించే వరకు తమ పోరాటం ఆపే ప్రసక్తే లేదని అంగన్వాడీ కార్యకర్తలు తెలిపారు. గత కొన్ని17 రోజులుగా గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ఉధృతమైంది. రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. డిమాండ్లు సాధించేవరకు పోరాడుతామని అంగన్వాడీలు స్పష్టం చేశారు. ఎపి అంగన్ వాడీ పార్మర్స్, హెల్డర్స్ యూనియన్ నాయకులు రమాదేవి మాట్లాడుతూ తమ సమస్యలు న్యాయబద్ధమైనవని అన్నారు. వీరి రిలేదీక్షకు సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, బేతా శ్రీనివాసరావు సంఘీ భావం తెలిపారు. సంఘ నాయకులు సాంబ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో బ్రౌంజ్ మెడల్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 67వ నేషనల్స్ స్కూల్స్ గేమ్స్‌లో అండర్ 14 స్థాయిలో వాలీబాల్ గేమ్‌లో దేశ స్థాయిలో 3 వ స్థానం పొంది బ్రౌంజ్ మెడల్ అందుకున్న గుర్రాల మోహన్ సంజయ్‌ను పులిగడ్డ ఎపిఆర్ స్కూల్ ప్రధానాచార్యుల్ ఎస్.టి.పి కుమార్ అభినందించారు. ఇటీవల ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరిగిన 67వ నేషనల్ స్కూల్స్ గేమ్స్‌లో అండర్ 14 స్థాయిలో వాలీబాల్ గేమ్ ఆడి ఢిల్లీ, తెలంగాణా రాష్ట్రాలను ఓడించి దేశ స్థాయిలో 3 వ స్థానంలో బ్రౌంజ్ మెడల్ సాధించిన గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విదార్థినిని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.టి.పి కుమార్, పి.ఇ.టి జి వీర కుమార్, ఉపాధ్యాయులు గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. రానున్న కాలంలో మరిన్ని ఫలితాలను సాధించి దివిసీమ ఖ్యాతిని ఇమడింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కిలారి ఆగ్రహం



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : చేబ్రోలు మండల తెలుగు దుష్ప్రచారాల పార్టీ నాయకులతో కలసి దొంగ ఏడుపు ఏడుస్తున్నాడు. మండల పరిధిలో ని గ్రామాలలో గతంలో 172ఎకరాలు అక్రమంగా తవ్వారు. ఇసుక రీచ్ లలో కూడా అక్రమంగా దోపిడీ చేశారు. నువ్వు నీ తమ్ముడు సురేంద్ర కలసి అప్పనంగాప్రభుత్వ భూములలో తవ్వకం జరిపారు. దళితుల భూములలో బలవంతంగా లాక్కొని అక్రమంగా తవ్వకాలు జరిపారు. ఈప్రాంతంలో మైనింగ్ డాన్ గా ధూళిపాళ్ల పేరు సంపాదిం చాడు. డివిసి పేరుతో ట్రస్ట్ పెట్టి అప్పనంగా పది ఎకరాలు కొట్టేసిన ఘనత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దే. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నాడు. గతంలో దళితు లు నీమీద కంప్లైంట్ ఇచ్చిన మాట వాస్తవం కాదా చెప్పాలి. గ్రావెల్ తోలే ప్రతి లారీ తెలుగు దేశం పార్టీకి చెందిన వారిదే. ఈ ప్రాంత ప్రజలు ధూళిపాళ్ల మోహన వుమ్మేస్తున్నారు. గతంలో నీమీద రైల్వే శాఖ పోలీస్ కేసు పెడితే ఎంపీ నీ పట్టుకొని కేసు మాఫీ చేయించకొన్న మాట వాస్తవమో కాదో చెప్పాలి. ఈ ప్రాంతంలో ప్రజల ను భయ భ్రాంతులకి గురిచేసి కుల మతాలకు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. పాల రైతులకు చెందాల్సిన బోనస్ సొమ్ముతో డివిసి హాస్పటల్ కట్టావ్. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి గురిం చి అవాకులు చవాకులు మాట్లాడితే సహించం. పాల డయిరీలు తెలుగుదేశం హయాంలో నిర్వీర్యం చేశారు. పాల రైతుల కష్టాన్ని ధూళిపాళ్ల కుటుంబీకులు అనుభవిస్తున్నారు. మూడు జిల్లాల్లో జగనన్న కాలనీలకు ఇక్కడినుండి గ్రావెల్ పపడం జరిగింది. ధూళిపాళ్ల దొంగ నాటకాలు చాలించాలి. గతంలో మైనింగ్ను అడ్డుకున్నందుకు ఈప్రాంత ప్రజలపై అక్రమ కేసు పెట్టించిన ఘనత ధూళిపాళ్ల దే. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో కొత్త నాటకానికి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెరలేపారు. నీమీద తగిన చర్యలు తీసుకుంటాం.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తాడేపల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పోలకంపాడు 3 బొమ్మల సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్, పట్టణ ఓబీసీ చైర్మన్ లోడగల శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ముఖ్య అతిధులుగా పాల్గొన్న గుంటూరు జిల్లా ఓబీసీ చైర్మన్ కుర్ర పున్నారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం ప్రత్యేక హోదాపై తొలి సంతకం,పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామనిఅన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అమరావతి రాజధాని ఇక్కడే ఉంటుందని అన్నారు. త్వరలో ప్రియాంక గాంధీ అమరావతిలో పర్యటిస్తారని భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి బలమైన నాయకులు రాబోతున్నారని అన్నారు.భారత జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షులు దర్శనపు శ్యామ్యూల్, పట్టణ ఓబీసీ చైర్మన్ లోడగల శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయ సభ్యులు ఏలే హేమ సుందర్రావు, మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28న బొంబాయిలో 72 మంది తో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలనుగె లుచు కుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఓబీసీ చైర్మన్ దామర్ల వీర ప్రసాద్, గుంటూరు జిల్లా ఓబీసీ కార్యదర్శి మొద్దూరి శ్రీనివాసరావు, మునిపల్లి సురేష్,తమ్మినేని వెంకట దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఉండవల్లి కోస్టల్ బ్యాంక్ రజతోత్సవం...పాల్గొన్న ముఖ్యులు



తాడేపల్లి మేజర్ న్యూస్ : కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ ఉండవల్లి శాఖ యందు బ్యాంకు యొక్క రజదోత్సవ సందర్భంగా వి ని యొ గ దా రు ల సదస్సును ఏర్పాటు చేయబడింది. కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ 1999వ సంవత్సరంలో ఏర్పాటు చేయబడింది. బ్యాంకు ఎండి బి. వేణుగోపాల్ రెడ్డి, జనరల్ మేనేజర్ కె ఏ వి రామన్ , సారథ్యంలో అభివృద్ధి పథంలో ఉంది.ఖాతాదారులకు బ్యాంకు యొక్క విశిష్ట సేవలు డిపాజిట్లు బ్రాంచ్ అందించే వివిధ రకాలైన వివిధ రకమైన అప్పులు గురించి తెలియజేయడం జరిగి%శీ%ది. ముఖ్యంగా వాహనలోనూ కళ్యాణమస్తు గృహ రుణం గురించి తెలియజేసిన వారికి ఉన్న సందేహాలు నివృతి చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ఖాతాదారులకు పూలు మరియు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేట్ ఆఫీస్ విజయవాడ నుండి రవికుమార్ గుప్తా , బ్రాంచ్ మేనేజర్ వర కుమార్ , సిబ్బంది హరిత, అజయ్ నాయక్, శ్రీనాథ్, నాగార్జున పాల్గొన్నారు.

# సినీ నటులు విజయకాంత్ మృతి పట్ల సంతాపం




తెనాలిరూరల్,మేజర్ న్యూస్: సినీరంగంలో కెప్టెన్ స్థాయికి సంచలన నటుడు, తమిళ హీరో విజయ కాంత్ ఎదిగారని మా -ఏపి వ్యవస్థాపకుడు,సినీ దర్శకుడు దిలీప్ రాజా అన్నారు.రూరల్ మండలం పెదరావూరు స్టూడియోలో గురువారం విజయ కాంత్ సంతాప సభను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహించింది.ఒక వైపు సినిమాల్లో రాణిస్తూ మరోవైపు రాజకీయాల్లోనూ స్వయంగా తమిళనాడులో డిఎండికె పార్టీని స్థాపించిన ప్రతిభాశాలి విజయకాంత్ అని ఆయన కొనియాడారు. ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకుని తానూ శాసనసభలో అడుగుమోపారని ఆయన పేర్కొన్నారు.విజయకాంత్ మరణం పట్ల మా - ఏపి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమా నులకు మా-ఏపి సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు దిలీప్ రాజా తీర్మానాన్ని ఆమోదించారు. కార్యక్రమం లో నటులు మిలటరీ ప్రసాద్, అమీర్ చౌధురి,మా-ఏపి సభ్యులు పాల్గొన్నా రు. సమావేశానికి ముందు విజయ కాంత్ మరణం పట్ల కొద్దిసేపు మౌనం పాటించారు.

# జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పర్యటన





పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పర్యటించారు. రేపు శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డా. మన్సుఖ్ మాండవియా అధికారిక పర్యటన ఉన్న నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించారు. స్థానిక పాఠశాల, సచివాలయ ప్రాంతాలలో పర్యటించి ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. తెనాలి ఆర్డిఓ ప్రకార్ కౌర్, పొన్నూరు తహసిల్దార్, శ్రీకాంత్ కేదార్నాథ్, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు చేపట్టిన అధికారులు



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో గత రెండు రోజులుగా మున్సిపల్ సిబ్బంది సమ్మె చేపట్టిన నేపథ్యంలో పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ నయూం అహ్మద్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సచివాలయ శానిటరీ సిబ్బంది కలిసి ప్రైవేటు సిబ్బందితో పట్టణంలోని ప్రధాన కూడళ్లలోని చెత్త చెదారం వ్యర్థాలను యుద్ధప్రాతిపదికపై పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

# మూడో రోజు మున్సిపల్ కార్మికులు సమ్మె



తాడేపల్లి మేజర్ న్యూస్ : మున్సిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంటు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె మూడో రోజుకు చేరుకుంది. పారిశుధ్య కార్మికులు సమ్మె వలన పట్టణంలో పారిశుధ్య పనులు అటకెక్కాయి. తాడేపల్లి పట్టణం, రూరల్ గ్రామాల్లో ఉన్న కార్మికులు ఉదయం నుంచి సమ్మె చేసి పట్టణంలోని మున్సిపల్ జోనల్ కార్యాలయం వద్ద చేరుకుని చెవ్వులో పువ్వు పెట్టుకుని నిరసన తెలిపారు. ఎపి రైతు సంఘం నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి ఈ సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, నీట సరఫరా, వీధి లైట్లు, యు. జి. డి కార్మికులకు స్కిల్డ్, సిమి స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ, సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిఐటియు నాయకులు కొట్టె కరుణాకరరావు తదితరులు మద్దతు తెలిపారు. ఈ సమ్మెకు కె. వెంగమ్మ, జి. కొండయ్య, యం. కామాక్షి, జె. రాంబాబు, నాని తదితరులు నాయకత్వం వహించారు.

# యువనాయకుడు దేవినేని అవినాష్‌కు కృతజ్ఞుడై ఉంటా

కృష్ణలంక, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షులుగా నియమించినందుకు కామేష్ (కాము) దేవినేని అవినాష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం గుణదల తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నియోజవర్గ ఇన్చార్జ్ దేనిని అవినాష్ , వైఎస్ఆర్సిపి రాష్ట్ర సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు, నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,మాజీ డిప్యూటీ మేయర్, ఆళ్ల చల్లారావు, ఎన్టీఆర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొరివి చైతన్య(వర)ని కామేష్, ఎన్.సాయి, సుబ్రహ్మణ్యం కలిసి పుష్ప గుచ్చిం ఇచ్చి శాలువాతో సత్కరించడం, వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో యువ నాయకుడు వైస్సార్సీపీ తూర్పు నియోజకవర్గం ఇంచార్జి దేవినేని అవినాష్, ఆళ్ల చల్లారావు అప్పగించిన బాధ్యతను తూచా తప్పక స్వీకరిస్తూ జీవితాంతం డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఆళ్ల చెల్లారావుకి విధేయుడు గా ఉంటూ దేవినేని అవినాష్‌కి ఫాలోవర్‌గా ఉంటూ జీవితాంతం కృతజ్ఞుడై ఉంటానని కామేష్ (కాము) తెలిపారు.





## 8 ఏళ్ల తర్వాత మళ్లీ మీ జీ సినిమాలులో ఇంద్ర !

**విజయవాడ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** తెలుగు టెలివిజన్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ గల ఛానల్జీ సినిమాలు. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ సినిమాలు మెగా బ్లాక్బస్టర్ మూవీ 'ఇంద్ర'తో ఈ ఏడాదిని ఘనంగా ముగించేందుకు సిద్ధమైంది. ఇంద్ర సినిమా విడుదలైఘన విజ యం సాధించి రెండు దశాబ్దాలు పూర్తయింది. మెగాస్టార్ చిరంజీవి, సోనాలీ బింద్రేజంటగా నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ ఇంద్ర, డిసెంబర్ 30న సాయంత్రం 6 గంటలకు జీ సినిమాలులో! ఎనిమిదేళ్ల తర్వాత మరోసారి బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు జీ సినిమాలు వేదికగా ఇంద్ర సినిమా ప్రసారం కానుంది. వైజయంతీ మూవీస్సమర్పణలో బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ప్యాక్డ్ చిత్రం ఇంద్ర. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విడుదలై 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మరోసారి మెగాస్టార్ చిరంజీవి, సోనాలి బింద్రే నటించిన ఈ సినిమా విజయాన్ని అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు. రాయలసీమలోని ఫ్యాక్షన్ కుటుంబానికి చెందిన టాక్సీ డ్రైవర్ శంకర్ నారాయణ్ (చిరంజీవి పాత్ర) చుట్టూ తిరిగే ఈ చిత్రం సమాజంలో లోతుగా పాతుకుపోయిన శత్రుత్వాన్ని అంతం చేసేందుకు ఇంద్రసేనా రెడ్డి చేసిన ప్రయత్నాన్ని చక్కగా చూపిస్తుంది. క్షమాగుణం, సయోధ్య, న్యాయం యొక్క ఇతివృత్తాలే ప్రధాన కథాంశంగా ఈ చిత్రం రూపొందింది. ఈ సినిమా మూడు నంది అవార్డులను గెలుచుకుంది. ఉత్తమ నటుడి విభాగంలో చిరంజీవి ప్రశంసలు అందుకున్నారు.




## అధిక దిగుబడి పంట రకాలపై క్షేత్ర దినోత్సవం



**వత్సవాయి డిసెంబర్ 28 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కన్నెవీడు గ్రామంలో డాక్టర్.కే.ఎల్. రావు కృషి విజ్ఞాన కేంద్రం యొక్క ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్.ఎస్. కృష్ణంరాజు ఆధ్వర్యంలో కంది పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్ వారి సౌజన్యంతో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలు భాగంగా పప్పు ధాన్యాలలో అధిక దిగుబడి నిచ్చే కంది రకాల అయిన టువంటి ఎల్.ఆర్.జి-52, ఎల్.ఆర్.జి 133-33 రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా అధిక దిగుబడి నిచ్చే మేలైన రకాలను రైతుల చేరువలో తీసుకు వెళ్ళే ఉద్దేశ్యమే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.ఎల్. రావు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కంది పంటను పొరుగు రైతులకు చూపించి దాని యొక్క ముఖ్య లక్షణాలను సహా రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్. పి. ఎన్. శివప్రసాద్, ఎన్.రాజనర్సింహ, డాక్టర్. ఐ. వెంకటరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు టీడీపీ ప్రభుత్వంలోనే న్యాయం

**కరోనాతో మృతి చెందిన కుటుంబాలకు తలో రూ. 50వేలు పరిహారం అందజేత**



**గుడివాడ, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీల్లోని పారిశుద్ధ్య కార్మికులకు టీడీపీ ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందని ఆ పార్టీ ఇంఛార్జి వెనిగండ్ల రాము తెలిపారు. సమానపనికి సమాన వేత నం ఇవ్వాలన్న డిమాండ్తో మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన హామీలనే నెరవేర్చాలని ఒకపక్క మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ వర్కర్లు, మరోవైపు విద్యాశాఖలో సర్వశిక్షా అభియాన్ కింద పనిచేసే సిబ్బంది అడిగీ, అడిగీ విసిగి ఆందోళన బాటపట్టారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతోనూ రైతులూ, న్యాయవాదులూ రోడ్డెక్కారన్నారు. అందరినీ ఇన్నిరకాలుగా ఇబ్బంది పెట్టడం చూస్తుంటే జగన్ పాలన హిట్లర్ పాలనను తలపిస్తుందన్నారు. కరోనా సమయంలో ముగ్గురు మున్సిపల్ కార్మికులు మృతిచెందితే నేటికీ వారికి పరిహారం రాలేదన్నారు. గుడివాడ ఎమ్మెల్యే తాను మోనార్కునని చెప్పడం మినహా ప్రజలకు ఆయన వల్ల వరిగింది లేదన్నారు. కరోనాతో మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికీ తలో రూ. 50వేలు చొప్పున రూ. 1.5లక్షలు అందజేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆందోళన బాటపట్టిన ప్రతీ కార్మికుడూ, ఉద్యోగికి న్యాయం చెయ్యాల్సిందేనని రాము డిమాండ్ చేశారు. లేనిచో టీడీపీ అధికారంలోకి వచ్చాక అందరికీ న్యాయం చేస్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు వడ్డాది నాగరాజు, మాజీ కౌన్సిలర్ దుర్గారావు, సాంబశివరావు, ప్రకాష్, రమేష్, రాంబాబు, శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

## తల్లి- చెల్లికి నయవంచక ద్రోహం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ నందు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య గురువారం వారి కార్యాలయంలో జగన్ నమ్మక ద్రోహి అంటూ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన పులివెందుల ప్రజలకు నమ్మకద్రోహం చేశారు. ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన కడప ప్రజల్ని మోసం చేసి కడప స్టీల్ ప్లాంట్ లేదు- అన్నమయ్య డ్యాం బాధితుల్ని నట్టేట ముంచారు.విద్యుత్ ఛార్జీలు పెంచనని హామీ ఇచ్చి మాట తప్పి మడమ తిప్పి రూ.64 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాలు రాష్ట్ర ప్రజలపై మోపారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారి మళ్లించారు. 120 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు- 14 లక్షల ఎకరాల అసైన్ మెంట్ భూములు కబ్జా చేశారు. బ్యాక్ లాగ్ పోస్టులు 1.40 లక్షలు భర్తీ చేయకుండా సామాజిక న్యాయం గొంతు కోశారు.చివరకు ప్రశాంత్ కిషోర్ నమ్మకాన్ని కూడా కోల్పోయిన నీకు విశ్వసనీయత లేదు- అందుకే జనం జగన్ రెడ్డి ని నమ్మక ద్రోహి అని జనం అంటున్నారని అన్నారు.

## జావా యెజ్డీ కీప్ రైడింగ్‌లో కొత్త అధ్యాయం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** శీతాకాలం కొనసాగుతుండగా, స్వేచ్ఛా స్ఫూర్తి గల బైకర్లందరికీ రైడ్ కోసం బయలుదేరమని, 'కీప్ రైడింగ్' కార్యక్రమంతో మన అందమైన దేశాన్ని అన్వేషించమని జావా యెజ్డీ మోటర్‌సైకి ల్స్ పిలుపునిస్తోంది. ఈ కార్యక్రమం కింద ఈనెల 31లోపు జావా 42, యెజ్డీ ఐ రోడ్‌స్టర్ కొనుగోలుతో, మొదటి నెల ఇంధనం ఉచితంగా అందిం చనున్నారు. ఈ వేరియంట్‌లను బుక్ చేసి, డెలివరీ చేసే కస్టమర్‌లందరూ 'కీప్ రైడింగ్' కార్యక్రమం కింద రూ.30,000 వరకు ప్రయోజనాలను పొందవచ్చు.

## గ్లూకోవిటా బోల్ట్స్‌తో మోటు పత్లు మాగ్నెట్




**విజయవాడ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** ఎనర్జీ సప్లిమెంట్ విభాగంలో తిరుగులేని నాయకునిగా ఉన్న గ్లూకోవిటా బోల్ట్స్, భారతదేశంలో అత్యంత ఇష్టపడే పిల్లల వినోద ఫ్రాంచైజీ ఫ్లాగ్‌షిప్ షో మోటు పత్లు నికెలోడియన్‌తో తన అద్భుతమైన భాగస్వామ్యాన్ని టీవీసీ ద్వారా ప్రకటించింది. భారతీయ మీడియా సంస్థలలో అతి పెద్ద వ్యాపార విభాగమైన వయాకామ్ 18 కన్స్యూమర్ ప్రోడక్ట్స్‌తో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా మా వినియోగదారులను అర్థం చేసుకుంటూ, వారిని ఆకట్టుకునే బ్రాండ్‌గా నిలుస్తుంది. మోటు పత్లు మాగ్నెట్ ఆఫర్ భారతదేశంలో నంబర్ వన్ టూన్స్ మోటు పత్లు ప్రపంచాన్ని శక్తివంతతను, మనోజ్ఞతను ఒక్కచోటుకు తీసుకువస్తుంది. ప్రతి ప్యాక్ బోల్ట్‌తో, బాలలు తమకు ఇష్టమైన మోటు పత్లు పాత్రలను కలిగిన అయస్కాంతాన్ని అందుకుంటారు.

**తేలప్రోలు, లంకపల్లి గ్రామంలో..**

## ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్



**గన్నవరం, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర ఆటల టోర్నమెంట్‌లో భాగంగా గురువారం ఉంగుటూరు మండలం 11 గ్రామ సచివాలయలలో ఆయా అట మైదానాలు 55 ఆటలకు (కబడ్డీ,- ఖో ఖో,షటిల్, క్రికెట్, బ్యాడ్మింటన్) షెడ్యూల్ ఇవ్వడం జరిగినది. తేలప్రోలు, లంకపల్లి గ్రామంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటిలలో ఎంపిడిఓ జీవస్వీ శేష గిరిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. యువతి యువకులు ఈ టోర్నమెంట్ ఆటల పట్ల ఆసక్తి కలిగి చురుగ్గా పాల్గొని, ఆటలు ఆడుతున్నారు. తేలప్రోలులో 85 సం. వయస్సు కలిగిన వి.నాగిరెడ్డి బ్యాడ్మింటన్ పోటిలో పాల్గొని విజయం సాధించారు అని ఆయన తెలిపారు.

## ఘనంగా నూకానమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలు



**చందర్లపాడు, డిసెంబర్ 28, మేజర్ న్యూస్:** మండలంలోని చింతలపాడు గ్రామంలో వేంచేసి యున్న నూకానమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహించే చింతలపాడు నూకానమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కరుణ, కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సామాజిక సమస్యలపై చైతన్యాస్త్రాలు

# నంది నాటకాలు

• ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న నాటికలు • సామాజిక సమస్యలపై దృశ్య కావ్యాలు

జిల్లా కేంద్రమైన గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రాష్ట్రస్థాయి నంది నాటక ఉత్సవాల పోటీలు ఈనెల 23 నుంచి రసవంతంగా సాగుతున్నాయి. పలు నాటికలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేస్తున్నాడు. అధికారులు సైతం నాటికలను వీక్షిస్తూ ప్రదర్శకులకు అభినందనలు తెలియజేస్తున్నారు. సినీ నటులు పోసాని కృష్ణ మురళి, సమాచారం శాఖ కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. కొన్ని నాటికలకు ముందున్నడు లేనివిధంగా పారితోషకం అందిస్తూ రంగస్థలం కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. నాటికల ద్వారా సామాజిక చైతన్యం తీసుకువస్తున్నారు. కళాకారులకు మంచి వసతులతో పాటు రుచికరమైన భోజన సదుపాయాలు కలిగిస్తున్న పోసాని కృష్ణ మురళి, కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి కళాకారుల మన్ననలు పొందుతున్నారు. గత ఆరు రోజుల నుంచి సాగుతున్న ఈ నంది నాటకోత్సవాలు నేటితో ముగియనున్నాయి. ప్రతిభ కనబరిచిన నాటికలు, కళాకారులకు నందులను అందజేయనున్నారు. ఈ నందుల పండుగకు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.

(గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో)

ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టీ.వి. నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నంది నాటకోత్సవాలు గురరువారం నాటికి ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈప్రదర్శనలనీ సామాజిక సమస్యలపై ఎక్కుపెట్టిన చైతన్యాస్త్రాలుగా వుండి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రదర్శనలోనూ నటీనటుల నటనలు ప్రేక్షకుల మనసులను ఆకట్టుకున్నాయి.

**నర్తనశాల (పౌరాణిక పద్యనాటకం):** ఇది మహాభారతం విరాట పర్వం లోని పాండవుల జ్ఞాత వాస కథ. స్త్రీ వ్యామోహంలోపడి అధర్మ మార్గాన నడిచే వారందరికి అధఃపతనం తప్పదు. న్యాయమార్గాన నడిచేవారందరికీ ధర్మమే దైవమై నిలిచి కాపాడుతుందని ఈ నాటకం సందేశమిచ్చింది. రంగకృష్ణయ్య రచనకు అర్జునరావు దర్శకత్వం వహించారు.

**మూడు ప్రశ్నలు నాటిక :** నేటి బాలల చదువుల తీరును ప్రశ్నించితి ఈనాటిక. తలిదరండ్రులు బళ్లో పెద్దెలు ర్యాంకులు, మార్కులు అంటూ బాల్యాన్ని నలిపేస్తూ అనవసర పుస్తకాల మోతతో పిల్లలను మానసికంగా శారీరకంగా బాధలకు గురి చేస్తున్న తీరును ప్రశ్నించి చదువుల తీరు తెన్నునలు మారాలని చెప్పిన నాటిక ఇది. రచన ఆకురాతి భాస్కర చంద్ర, దర్శకత్వం వాసు. యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ విజయవాడ వారి ప్రదర్శన ఇది.

**'ఇంద్రప్రస్థం' నాటకం :** అభినయ ఆర్ట్స్' గుంటూరు వారి ప్రదర్శన ఇది.స్నిగ్ధ రచనకు ఎన్ రవీంద్ర రెడ్డి దర్శకత్వం వహించారు. ప్రేమ అనేది సృష్టిలో గొప్పదే....కానీ....ఆ ప్రేమలు ఆనందించే విధంగా ఉండాలే తప్ప అనాలోచితంగా వెర్రిగా పరుగెడితే జీవితం విలువలు నాశనం అవుతాయని తెలియ జెప్పిందీ నాటకం. ఆదర్శవం తమైన తండ్రి బిడ్డల పెళ్లి విషయంలో ఎలా నడుచుకోవాలో నాటకంలో కనిపించింది. నాన్న ఉంటేనే ఏ ఇల్లు అయినా "ఇంద్ర ్ప్రస్థం"లా వెలిగిపోతుందని తెలియజెప్పటమే ఇంద్రప్రస్థం నాటకం.

**మహాభినిష్క్రమణ" నాటిక :** ప్రఖ్య చిల్డ్రన్ ఆర్ట్ థియేటర్ తెనాలి వారు ఆరాధ్యుల తేజస్వీ ప్రఖ్య రచనకు అద్దేపల్లి లక్ష్మణ శాస్త్రి దర్శకత్వ వహించిన యువ కళాకారుల పౌరాణిక నాటిక ఇది. రామాయణ కథలో శ్రీరాముడి అవతార పరిసమాప్తికి సంబంధించిన కథలను తీసుకుని నాటికగా మలచారు. శ్రీరామ అవతారం ముగిసే సమయం దగ్గర పడినప్పుడు బ్రహ్మ దేవుడు కాలపురుషుడిని రాముడి దగ్గరకు వెళ్లి విషయం చెప్పిరమ్మని బ్రహ్మ దేవుడు చెప్పాడు. అప్పుడు కాలపురుషుడు రాముడి దగ్గరకు మారువేషంలో వచ్చి ఏకాంతంగా మాట్టాడాలని ఆ సమయంలో ఎవరూ అటు రాకూడదని వచ్చిన వారికి మరణ శిక్ష విధించమని రాముడికి చెప్పాడు. రాముడు ఎవరూ లోపలికి రాకుండా తన తమ్ముడు లక్ష్మణుడినే కాపలా వుంచాడు. ఆ సమయంలో దూర్వాసుడు వచ్చి శ్రీరాముడిని అత్యవసరంగా కలవాలని లోనికి అనుమతించక పోతే రాజ్యాన్నే శపిస్తానని అన్నాడు. లక్ష్మణుడు చేసేది లేక తనవల్ల రాజ్య ప్రజలు బాధపడటమెందుకని అనుమతిస్తాడు. ఙ్ఞ భంగం చేసనందుకు శ్రీరాముడు లక్ష్మణుడు తన తమ్ముడైనా శిక్ష విధిస్తాడు. ఈ కథా సారాన్ని చక్కగా నాటికగా ప్రదర్శించి తమ్ముడైనా ధర్మం తప్పని శ్రీరాముడి వ్యక్తిత్వాన్ని ఈ నాటిక ప్రకటించింది.

**పక్కింటి మెగుడు :** భార్యాభర్తలు సఖ్యతగా ఉంటేనే తన ఆస్థి మనవడికి దక్కుతుందని, లేకుంటే ఆస్థంతా ఒక ఆశ్రమానికి చెందేలా వీలునామా రాసి కన్నుమూశారు. ఓ తాత, బామ్మ. వీలునామాలో చూపిన రెండు కోట్ల ఆస్థిని వారికి ఇవ్వడానికి ఓ లాయరు వచ్చినప్పుడు ఆస్తి తీసుకునే వ్యక్తి మధు ఇంట్లో ఉండడు. అప్పుడు తన స్నేహితురాలి ఆస్తిని కాపాడటం కోసం సీత తన మొగుడిని స్నేహితురాలి మొగుడిగా చూపించి నాటకమాడుతుంది. ఆ నాటకంలో భాగంగా సీత తనకు ఇంకా పెళ్లి కాలేదని చెప్పగా, లాయరు ఆమెను ప్రేమిస్తున్నానని, కాబట్టి పెళ్లి చేసుకోమని అడుగుతాడు. ఈలోపు మధు వస్తాడు. అతనికి ఈ నాటకం విషయం చెప్పి ఆ లాయరును కట్టడి చేయాలని నీవు సీతకు అన్నగా నటించమని చెబుతారు. లాయరు మధుతో సీతను పెళ్లికి ఒప్పిస్తే తనకున్న ఇల్లు, పాతిక లక్షల చెక్కు ఇస్తానని చెప్పాడు. గోపి తండ్రి జగన్నాధం గోపి ఇంటికి వస్తాడు. తన కోడలు ఎవరో తెలియక తికమక పడుతుండగా పక్కింటి స్నేహి తురాలికి ఆ స్తి ఇప్పించడం కో సమే ఈ







నాటక మాడామని చెబు తారు. లాయరు తన ఇంటి ఆస్థి పత్రం, పాతిక వేల చెక్కు ఇచ్చి సీతతో పెళ్లి చేయమని కోరతాడు. వీళ్లాడిన నాటకం విషయం లాయరుకు చెబుతారు. లాయరు బాధపడుతూ తన ఆస్థి తనకు ఇవ్వాలని కోరతాడు. ఇతరుల అవసరా లను అవకాశంగా తీసుకొని ఎదుటివారిని బ్లా క్మెయి ల్ చెయ్యటం తప్పని, బుద్ధిగా ఉండమని తన ఆస్థి పత్రాలు, చెక్కును తిరిగి లాయరుకు ఇస్తారు. అందరూ సంతోషంగా గోపి, సీతలు మళ్లీ పెళ్లికి వాళ్ల ఊరు రావాలని జగన్నాధం కోరతాడు. ఇలా సందేశం హా స్యం రంగరించి ప్రదర్శితమైంది ఈ నాటిక. పండు క్రియేషన్స్ కొప్పోలు వారి ప్రదర్శన ఇది. రచన రామినేని





నాగేశ్వర రావు, దర్శకత్వం బాలినేని నాగేశ్వర రావు.

**"వసంత రాజీయం" :** శ్రీకళానికేతన్ హైదరాబాద్ వారు తడకమళ్ల రామచంద్ర రావు రచనకు డాక్టర్ మారంరాజు రామచంద్ర రావు దర్శకత్వం వహించిన నాటకమిది. కొండవీటిని పాలించే రాజ కుమారగిరి రెడ్డి. అతనికి కర్పూరవసంతరాయలు అన్న బిరుదుంది. శత్రురాజ్యమైన కళింగ గూఢచారి మహేంద్రుడు లకుమయ అనే నర్తకి తల్లిని గురువును బంధించి ఆమె గురువు వీరరాఘవాచారిలా లకుమను వసంతరాజు వద్దకు తీసుకుని వస్తాడు. వసంతోత్సవాలలో నాట్యం చేసి రాజును మెప్పించి రాజనర్తకి ఔతుంది లకుమ. లకుమ నాట్యం భూమికగా "వసంతరాజీయం" నాట్యశాస్త్ర గ్రంథం వ్రాస్తూ ఆమె ప్రేమలో పడతాడు రాజు. ఆమె రాజును ప్రేమిస్తుంది. లకుమను అడ్డం పెట్టుకుని రాజును చంపాలని చూస్తుంటాడు. గూఢచారి మహేంద్రుడు. రాజు పరిపాలనను, రాణిని విడిచి లకుమతోనే గడుపుతుంటాడు. మహేంద్రుని కుట్రతో అ డవికి వెళ్లి కుట్ర



విఫలం, వీరి వివాహంతో వస్తారు. రా జు, లకుమ, రాణి, మంత్రి, సేనానుల కోర్కెపై లకు మను కలిసి రాజ్యం కోసం రాజును విడువమం టుంది. లకుమ మాటయి స్తుంది. మహేం ద్రుడు రాజును చంపమని లకుమను ఒత్తిడి చేస్తాడు. మళ్లీ వసంతో త్సవాలలో వీరనా ట్యం చేస్తూ తన్నుతాను పొడుచుకుంటుంది లకుమ. రాజు దుఃఖించి, మహేంద్రుని బంధించి, వసంతరా జీయం అంకితమీ యగా తీసుకుని తృప్తిగా లకుమ కన్నుమూస్తుంది. చారిత్రక కథాంశాన్ని చక్కగా నాటకంగా మలచి చూపారు.

**రచన తడకమళ్ల రామచంద్రరావు, దర్శకత్వం :** డా.మారంరాజు రామచంద్రరావు. నేతృత్వంలో ఈ నాటిక రూపొందింది.





# భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం



## మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** సింగ్ నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయములో గురువారం తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో గత కొంతకాలంగా సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ పరిధిలో జరుగుతున్న భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్లోని ప్రతి బూతు పరిధిలో జరుగుతున్న భవిష్యత్తు గ్యారెంటీ బాండ్ల నమోదు కార్యక్రమాన్ని బూత్ ఇన్చార్జులను అడిగి తెలుసుకుంటూ, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను చూసి వైఎస్ ఆర్సిపి నాయకులలో ఓటమి భయం పట్టుకుందని, ఈరోజు సంపదని సృష్టించటం,ఆ సంపదని పేదలకి పంచిపెడతాం తెలుగుదేశం పార్టీ విధానం అనీ, తెలుగుదేశం పార్టీ హయాంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని సమానంగా తీసుకెళ్లి ఘనత చంద్రబాబు నాయుడుదనితెలిపారు. ఈరోజు మహాశక్తి పథకం విన్న మహిళలు అందరూ సంతోషం వెలుగుచుతున్నారని, స్వచ్ఛందంగా వచ్చి ఆడబిడ్డ నిధి పథకంలో తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారని, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వస్తారని, ఏ ఇంటిలో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నా సరే నమోదు చేసుకోవాలని, సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఆడబిడ్డ నీది ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు కుటుంబంలో ఎంత మంది ఉన్నా సరే నెలకి 1500 రూపాయలు చొప్పున ఇస్తామని తెలిపారు, అలాగే తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో చదువుతున్న పిల్లలు ఎంతమంది ఉన్నా,సంవత్సరానికి 18 వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు. నిరుద్యోగ భృతి కింద ప్రతి నిరుద్యోగికి 3000 రూపాయలు అందజేస్తామని, ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. అలాగే యువతలో నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు వ్యాపారం చేసుకునే యువతకు బ్యాంకు ద్వారా 10 లక్షల రుణం అందిస్తామని, ప్రతి ఇంటికి వెళ్లి బాండ్లని అందచేయటమే కాకుండా, తమ టెక్నికల్ టీం సభ్యులు యాప్ లో కూడా నమోదు చేస్తున్నారని తెలుగుదేశం,జనసేన పార్టీల ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం లబ్ధిదారులందరికీ కూడా ఈ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీలో అఖండ విజయం ఖాయమని, అది తెలిసిన వైయస్సార్సీపి ఎమ్మెల్యేలు, ఎంపీలు పోటీ చేస్తానికి కూడా వెనుకడుగు వేస్తున్నారని దుయ్యబట్టారు. అది తెలిసిన జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేలను స్తానాలను మార్చి, గెలుద్దామని ప్రయత్నిస్తున్నారని, వైయస్సార్సీపి ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగిపోయారని, ఎన్ని ట్రిక్కులు ప్రయోగించిన ప్రజలు జగన్మోహన్ రెడ్డి మాయలో పడరని,ఈ నియోజకవర్గంలో చల్లని కాసు,వేరే నియోజకవర్గంలో ఎలా చెల్లుతుందని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్చార్జి లందరూ ఎన్నికలకు ఇంకా 100 రోజుల సమయం మాత్రమే ఉందని,ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ఉత్సాహంగా పనిచేసే,రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీల అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చి పెట్టాలని, ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను వివరించి వారికి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లతో కూడిన బాండ్లను అందజేయాలని సూచించారు. ఇప్పటివరకు సెంట్రల్ నియోజకవర్గంలో సుమారు 50 వేల పైచిలుకు ఇళ్లకు తాము బాండ్లు అందజేశామని రాబోయే రోజుల్లో మిగతా వారికి కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్, సింగం వెంకన్న, మల్లికార్జునరావు, చౌదరి సూర్యనారాయణ, పడమటి రామకృష్ణ, మాచర్ల గోపి, సురేష్, మురళి దేవి, సత్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని వీడేదీ లేదు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గత 2 రోజులుగా సోషల్ మీడియా వ్యాప్తంగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు అనే వార్తలకు ఆయన కుమారుడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా) వివరణ ఇచ్చి గురువారం చెక్ పెట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను గందరగోళంలోనికి పడవేయడానికి మాత్రమే కొందరు సోషల్ మీడియాలో ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. తన తండ్రి ఎల్లప్పుడూ అభివృద్ధిని కోరుకునే వారని చంద్రబాబు నాయుడు హాయాంలో మాత్రమే అభివృద్ధి జరుగుతుందని నమ్మే వ్యక్తి తాము తెలుగుదేశం పార్టీ వీడేదీ లేదని, సోషల్ మీడియాలో బుద్ధప్రసాద్‌పై జరుగుతున్న తప్పుడు కధనాలపై అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆయనతో పాటు అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు యాసం చిట్టిబాబు, కర్రా సుధాకర్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, నేతలు కురాకుల ప్రసాద్, గుడివాక నరహరి, సాయి తదితరులు పాల్గొన్నారు.




## ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలి

**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రభుత్వం తెచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం 27 ఆఫ్ 2023 ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ గుడివాడ కోర్టు వద్ద న్యాయవాదులు చేస్తున్న రిలే దీక్షలు గురువారంతో 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ చట్టం వల్ల ప్రజల స్థిరాస్తులు రాజకీయ నాయకుల కభంద హస్తాల్లో చిక్కుకుంటాయని దీక్షాపరులు నిరసన వ్యక్తం చేశారు. కోర్టుల జోక్యం లేకపోవడంతో పేదలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రెవెన్యూ అధికారులే నిర్వహిస్తున్న భూ రికార్డులు తప్పులతడకగా ఉండటంతో కనీసం కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందుతున్నారన్నారు. కొత్త చట్టంలో కోర్టుల జ్యోక్యాన్ని తీసేయడంతో పేదరైతులకు న్యాయం ఎండమావిగా మిగులుతుందన్నారు. అందరూ వ్యతిరేకిస్తున్న ఈ చట్టాన్ని కావాలని ప్రభుత్వం ఎందుకు అమలుచేసేందుకు చూస్తోందని ప్రశ్నించారు. 11వ దీక్షలో పలువులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మెకు తంగిరాల సౌమ్య సంఘీభావం



**నందిగామ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణ ముందు గురువారం గత మూడు రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ చెవిలో పువ్వులను పెట్టుకుని విన్నూతనంగా దీక్షబూనిన మున్సిపల్ కార్మికుల దీక్షకు పట్టణ తెదేపా కౌన్సిలర్స్,తెదేపా నేతలతో కలసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు అందజేసే సేవలకు వారికి పాదాభివందనం తెలిపారు.గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో నేను ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో మున్సిపల్ కార్మికులకు యూనిఫార్మ్, చేతులకు గ్లౌజులు, కాళ్లకు బూట్లను ఈ విధంగా కిట్లను అందజేశారు.ఒక్క ఛాన్స్ మాయతో రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని జగన్ రెడ్డి నిట్ట నిలువునా ముంచేశాడు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దిగి రావాలి మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.మున్సిపల్ ఆప్ కాసు ఉద్యోగులు కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, సగం జీతం పెన్షన్ గా ఇవ్వాలి.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఈ ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సుజన ఫౌండేషన్‌లో కోర్సు పొందిన వారికి సర్టిఫికెట్లు

**నందిగామ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** సుజనా ఫౌండేషన్ ఉమెన్ ఎంపవర్మెంట్ సెంటర్‌లో టైలరింగ్ ఎంబ్రాయిడరీ కోర్స్ 2వ బ్యాచ్ విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంలో కోర్సు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క మహిళకు అభినందనలు తెలియజేస్తూ వారికి సర్టిఫికేట్‌ను అందజేశారు. కోర్సు పూర్తి చేసుకున్న మహిళలు వారికి కోర్సు నేర్పిన కోమలికి, సుజనా ఫౌండేషన్ కర్త సుజనా చౌదరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ అధ్యక్షులు, కంటి వైద్యులు డా. చిన్నా, సుజనా ఫౌండేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వీరమాచినేని కిరణ్, నందిగామ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇంఛార్జి కొంగర దుర్గాప్రసాద్, నందిగామ సుజనా ఫౌండేషన్ ఇంఛార్జి చింతా. సృజన్ కుమార్, సుజనా ఫౌండేషన్ మెంబెర్స్ ఇంతియాజ్, తరుణ్ పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథి డా.చిన్నాని సుజనా ఫౌండేషన్ తరపున ఘనంగా సత్కరించారు.

## జాతీయ కాంగ్రెస్ పార్టీ139 వ " ఆవిర్భావ దినోత్సవం



**నందిగామ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్:** జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 139 వ " ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1916 లో జరిగిన ఆంధ్ర ప్రాంత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో జాతీయ మహాసభలు ఈ ప్రాంతంలో నిర్వహించేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా జాతీయ కమిటీ విజ్ఞప్తి చేశారు. 1922 లో గయా బీహార్ లో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభలలో ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ వారు అభ్యర్థనను ఆమోదించారు.1923 డిసెంబర్ 38వ భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలో అప్పటికి బ్రిటిషర్లు కోకోనడగా పిలుచుకునే కాకినాడ పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి సంపూర్ణ స్వతంత్రం అనే మహోన్నత ఆసియానికి కాకినాడ కాంగ్రెస్లో పునాది పడి ఆరేళ్ల తర్వాత 1929లో (ప్రస్తుతం పాకిస్తాన్) సమావేశంలో ఆమోదం లభించింది. మహాసభల్లో బీజం పడింది జవహర్ లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలేటి సతీష్ గింజ పల్లి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కర్లశ్యామ్ వరదబోయిన చిట్టిబాబు, దారెల్లి శ్యాం ప్రసాద్,వెల్లంకి తిమోతి జూపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎలక్షన్లలో సీఎం, వంశీల గెలుపు కోసం బీసీ వర్గాలు పనిచేస్తాయి



**గన్నవరం, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** వైయస్ఆర్సీపీ బీసీ రాష్ట్ర యువజన కార్యదర్శి జలసూత్రం రామ్మోహన్ గురువారం గన్నవరంలో మీడియాతో మాట్లాడుతూ. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న నాకు సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే వంశీ మోహన్ లు ఈ పదవినిచ్చి బాధ్యత మరింత పెంచారు అన్నారు. అన్ని బిసి వర్గాలను కలుపుకొని పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎలక్షన్లలో సీఎం జగన్మోహన్ రెడ్డి, వంశీ ల గెలుపు కోసం బి సి వర్గాలు పనిచేస్తాయని తెలిపారు.

## రేపు సప్త శ్రీనివాస దర్శనం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శనివారం పలు వెంకటేశ్వరస్వామి వారి దేవాలయాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతురావు గురువారం విలేకరులకు తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గ రేపల్లె, పరిసర ప్రాంత భక్తులు, ప్రజల విజ్ఞప్తి మేరకు అవనిగడ్డ డిపో నుండి ప్రతి శనివారం ఉదయం 4గంటలకు పలు వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు బస్సులు నడుపుతున్నట్లు ఈ సర్వీసు అవనిగడ్డ నుండి మచిలీపట్నం బంటుమిల్లి, నరసాపురం మీదుగా అప్పనపల్లి వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం, యాసం, మండపేట, వాడపల్లి, అన్నవరప్పాడు, కలమంచిలి, అబ్బిర పాడు వెంకటేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రాలను దర్శించుకుని మరుసటి రోజు ఉదయం 4 గంటలకు తిరిగి వచ్చేలా సర్వీసులను నడుపుతున్నట్లు ఒకొక్కరికి బస్సు చార్జీ కేవలం 850 రూపాయలు మాత్రమే అని ఈ సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం ఉందని, ఆశక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని డి.ఎం కోరారు. మరిన్ని వివరాలకు 7382899427 గానీ, 9959225466 గానీ సంప్రదించాలన్నారు.

## రొయ్యలకు ప్రభుత్వం నిర్ణయించి ధర అందించాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రొయ్యలకు గతంలో ప్రభుత్వం నిర్ణయించి మద్దతు ధరను ఇప్పించాలని ఆంధ్ర ప్రదేశ్ సాంద్రాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాక కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ చెరువులలో ఆక్వా కల్చర్ ప్రారంభించిన మొదలు పట్టుబడి పట్టేవరకు ఆక్వా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, సీడు, ఫీడ్‌లతో పాటు పెరిగిన మందులు, విద్యుత్ ధరలు రైతులను ఆర్ధికంగా కృంగతీస్తున్నాయని లకనం ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి మద్దతు ధరకు కూడా కొనుగోలు దారులు కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్త పరిచారు. 100 కౌంట్‌కు కనీసం 250 రూపాయల ధర ఉండాలని, ఆన్‌లైన్‌లో కొనుగోలు జరిపి సకాలంలో రైతులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందె శ్రీరామ మూర్తి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీరరాఘవులు గురువారం ఉదయం వంతెన సెంటర్‌లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. స్వతంత్ర్య సముపార్జన నుండి సమ్మున్నత భారతావణి వరకు భిన్నత్వంలో ఏకత్వం నుండి భారతావణి ఐక్యత వరకు నా దేశ రూపు రేఖలు తీర్చి దిద్ది ప్రతి భారతీయుడి గుండెల్లో నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం వైపుగా పరుగులు పెడుతుందని దిడ్ల అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉంటేనే నేడు ప్రతి రైతుకు, ప్రతి పేదవాడికి మేలు జరుగుతుందని, గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వం అధికారంలో లేకపోవడంతో పోలవరం నేటికి పూర్తి కాలేదని, ఈ పరిస్థితిలో కాంగ్రెస్ వస్తేనే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని చెప్పి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, నరహరిశెట్టి శ్రీమన్నారాయణ, ముస్లింమైనారిటీ నాయకులు గౌస్ లతో పాటు పలువురు ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం మా పొట్ట కొట్టొద్దు

### ఉచిత బస్ ప్రయాణం హామీతో ఆటో డ్రైవర్ల ఆందోళన



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఓట్ల కోసం మా పొట్టలు కొట్టొద్దని ఆటో డ్రైవర్లు బస్టాండ్ వద్ద బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు అంగడాల సతీష్ మాట్లాడుతూ అన్ని పార్టీలు ఓట్ల రాజకీయమే చేస్తున్నాయని ధ్వజమెత్తారు. బస్ ప్రయాణం ఉచితం అంటూ కష్టపడి బతికే ఆటో కార్మికుల పొట్టకొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విశాఖలో ఇటీవల జరిగిన టీడీపీ సభలో ఆపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం కల్పిస్తామన్నారని గుర్తు చేశారు. దీంతో వైసీపీ ప్రభుత్వం మహిళల ఓట్లు మరలకుండా సంక్రాంతి నుంచే బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇస్తున్నట్టు ప్రకటనలు చూస్తున్నామన్నారు. 50ఏళ్లు దాటిన మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చినా పర్వాలేదని, అందరికీ ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తే తాము రోడ్డున పడటం ఖాయమన్నారు. ఈ ఆందోళనలో యూనియన్ నాయకులు బాలస్వామి, ఎర్రబాబు, అచ్చయ్య, జార్జి, పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పుట్టుకతో వచ్చే కంటి సమస్యలపై అవగాహన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో గల రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో నెలలు నిండకుండా పుట్టే పిల్లల్లో, పిల్లల్లో పుట్టుకతో వచ్చే కంటి సమస్యలను గురించి గౌతమి నేత్రాలయ వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.గౌరీ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం ద్వారా పిల్లల్లో కంటి సమస్యలను పుట్టిన వెంటనే గుర్తించడం వలన వారికి అవసరమైన వైద్యం అందించి, కంటి చూపును మెరుగుపరచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎమ్ ఓ డా.నిరంజన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.హారిక, యస్ యన్ సీ యు మెడికల్ ఆఫీసర్ డా.శంకర్, అర్బీయస్కే కార్యాక్రమ అధికారి డా. హిమబిందు, టెక్నీషియన్ శివ, జిల్లాలోని పీహెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తి స్టడీ మెటీరియల్ పంపిణీ




**వత్సవాయి డిసెంబర్ 28 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గోపినేనిపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా స్ఫూర్తి స్టడీ మెటీరియల్ పదవ తరగతి విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ముఖ్యమంత్రి విద్యను ఒక యజ్ఞం తీసుకొని దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంచాలనే లక్ష్యంతో విశేష కృషి చేస్తున్నారు అని అన్నారు. పేదలకు నవర త్నాలను ఒక వరం లా ఇచ్చిన మహోన్నత మైన ప్రజా నాయకులు జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. నవరత్నాలలో భాగంగా ప్రతి పేదవాడికి ఇల్లు పంపిణీ చేసిన మహా నాయకులు మన ముఖ్యమంత్రి అని ఆయన అన్నారు. పిల్లవాడికి పాఠశాలలో చదివే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు, బ్యాగులు, సాక్షులు, బూట్లు, వాడితో పాటు అమ్మ ఒడి, పై తరగతులు చదువుతున్న విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు అందించాలని అదే లక్ష్యంతో ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ముందంజలో ఉండాలనే లక్ష్యంతో స్ఫూర్తి స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవి మన పాఠశాలకు మంచి పేరు సంపాదించాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తేజావత్ హసాని, ప్రధానోపాధ్యాయులు ఆర్.ఎల్ ప్రసాద్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు సెక్రటరీ భాను, రాంబాబు, మురలీకృష్ణ, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ యంత్రాలు నిల్వ చేసిన గోదామును తనిఖీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈవీఎం గోదాము సురక్షితంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా గురువారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు నిల్వ చేసిన గోదామును తనిఖీ చేశారు. గోదాములోని సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు లెక్క ప్రకారం ఉన్నాయా లేదా గోదాము తాళం చెవులు పక్కాగా ఉన్నాయా లేదా లాగ్ బుక్ ప్రకారం అన్ని వస్తువులు పద్ధతి ప్రకారం సరిగా ఉన్నాయా లేదా పోలీసు బందోబస్తు గట్టి పోలీసు బందోబస్తు ఉందా లేదా పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో జరుగు తున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. జెసిబి, రోలర్లతో మట్టిని చదును చేస్తున్న పనులను పిచ్చి మొక్కలను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆర్డిఓ కార్యా లయం నుండి ఈవీఎం గోదాము వరకు సిసి రోడ్డును పక్కాగా నిర్మించా లన్నారు. అంతే కాకుండా కలెక్టరేట్ వచ్చే సందర్శకులకు ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరుగుదొడ్లను త్వరగా నిర్మించాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, డిటి శ్యామ్, ప్రణాళిక వాస్తు కళా నిలయం విజయవాడ ప్రొఫెసర్ ప్రాజెక్టు మానిటరింగ్ పిడి కె.వి.రావు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మైనారిటీస్ విద్యార్థులు ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలనీ ఫీనికి సంభందించి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులను పంపండి అని రాష్ట్ర మైనోరీట్స్ ప్రన్సిపుల్ అండ్ గోబీర్నమెంట్ అడిషనల్ సెక్రటరీ అయిన ఏ ఏండి ఇంతి యాజ్ ని కలిసి ముస్లిం సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండీ సదర్ ఉద్దీన్ ఖురేషి వినతి పత్రము ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ మునీర్, తాజ్ గోల్డ్, ఎండీ జలీల్, పెదన ఇక్బాల్ ఇజహార్ పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బందరు మండలం అరిశేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చిట్టిపాలేం, అరిశేపల్లి గ్రామాల లో 15 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పేర్ని కిట్టు ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జీ చండిక అజయ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు సాక్షి చంద్ర శేఖర్,, పార్టీ నాయకులు, అభిమానులు వాలంటరీ లు గృహ సారదులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వ్యూహాల సమర్థ అమలుతో లక్ష్యాల సాధన

### ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ)పై అధికారులతో కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో అభివృద్ధి వ్యూహాలను సమర్థవంతంగా అమలుచేయడం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులతో పేర్కొన్నారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల మూడో జాతీయ సదస్సులో ఆకాంక్షిత జిల్లాలు, బ్లాకులపై గురువారం ప్రత్యేక సెషన్ జరిగింది. గౌరవ భారత ప్రధానమంత్రి హాజరైన ఈ సెషన్‌కు ఆకాంక్షిత జిల్లాలు, బ్లాకులకు సంబంధించిన అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, వివిధ శాఖల అధికారులు కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి, అమలు చేసిన ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం (ఏడీపీ) మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈ ఏడాది అక్టోబర్‌లో 100 ఆకాంక్షిత బ్లాకులను ఎంపిక చేసినట్లు తెలిపారు. మన జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు ఎంపికయ్యాయని.. ఈ మండలాల్లో పాలనా కార్యకలాపాలను మెరుగుపరచి, అన్ని విధాలా సమగ్రంగా అభివృద్ధి చేసి.. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల పటిష్ట అమలు, అధికారుల మధ్య సమన్వయం, పోటీతత్వ స్ఫూర్తి తదితరాలతో ఈ మండలాల సామాజిక, ఆర్థిక సూచికల్లో ప్రగతికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అయిదు కేటగిరీలకు సంబంధించి ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, అనుబంధ రంగాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రాథమిక మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధి, ఆర్థిక సమ్మిళిత రంగాల్లో మొత్తం 40 సూచికల్లో ప్రగతిని నీతి ఆయోగ్ ఎప్పటికప్పుడు మదించడం జరుగుతుందన్నారు. అందుబాటులో ఉన్న సామాజిక, ఆర్థిక వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఈ సూచికల్లో ప్రగతిని కనబరచొచ్చని.. ఇందుకు విద్య, వైద్య, ఆరోగ్యం, గ్రామీణ నీటిసరఫరా, వ్యవసాయం తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. వర్చువల్ సమావేశంలో సీపీవో వై.శ్రీలత, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్, పెనుగంచిప్రోలు ఎంపీడీవో హర్షసాయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువతలో ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం : ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 3వ రోజు నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కబడ్డీ ఆటల పోటిలను ప్రారంభించారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూ యువతలో క్రీడాకారులను గురించి వారిలో ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ, పంచాయతీ కార్యదర్శి బసవ లింగేశ్వర రావు, మాధవ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### అంగన్వాడీ కేంద్రాల కార్యకలాపాలు

## పూర్తిస్థాయిలో సజావుగా జరగాలి

### ఇన్‌ఛార్జు బాధ్యతలు తీసుకున్న సెక్రటరీలు సమన్వయంతో పనిచేయాలి

### టేక్ హోం రేషన్ సరుకును జనవరి 2వ తేదీలోగా కేంద్రాలకు చేరుకునేలా చూడాలి : ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** జిల్లాలోని 1,475 అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకలాపాలు పూర్తిస్థాయిలో సజావుగా సాగాలని.. ఎక్కడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. గురువారం అంగన్వాడీ కేంద్రాలకు చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఐసీడీఎస్ పీడీలు తదితరులతో మహిళా శిశుసంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, డైరెక్టర్ విజయకృష్ణన్ వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వర్చువల్‌గా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఇన్‌ఛార్జ్ జేసీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి తదితరులు హాజరయ్యారు. వీసీ అనంతరం కలెక్టర్ డిల్లీరావు అధికారులతో మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు సమ్మెలో ఉన్నందున ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగిందని.. ఈ ఏర్పాట్లతో అంగన్వాడీ కేంద్రాలు ఎప్పటిలాగే 100 శాతం సమర్థతతో పనిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సచివాలయాల సిబ్బందికి అథెంటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని.. ఈ సిబ్బంది అంగన్వాడీ కేంద్రాల ద్వారా పూర్తిస్థాయిలో సేవలందేలా చూడాలని స్పష్టం చేశారు. పౌర సరఫరాల విభాగం నుంచి రేషన్‌ను జనవరి 2లోగా అన్ని అంగన్వాడీ కేంద్రాలకు చేరేలా చూడాలని.. ఆపై జనవరి 5 నుంచి టేక్ హోం రేషన్ (టీహెచ్ ఆర్)ను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతల పోషణబీ ఆరోగ్యం తదితరాలకు సంబంధించి ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలు సరైన విధంగా అమలయ్యేలా చూడాలన్నారు. పాలు, గుడ్లు తదితరాలు సక్రమంగా అందించేలా చూడాలన్నారు. ఇండెంట్ సక్రమంగా రైజ్ చేసేలా, స్టాక్‌ను నిర్వహించేలా చూడాలన్నారు. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య సరైన విధంగా అందేలా చూడాలని.. హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు ఆదేశించారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి అనూరాధ, సీడీపీవోలు, పౌర సరఫరాలు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

### పాత కొత్త ప్రభుత్వ ఆసుపత్రులలో అంతరాయం లేని మెరుగైన విద్యుత్ సరఫరా



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** పాత కొత్త ప్రభుత్వ ఆసుపత్రులలో అంతరాయం లేని మెరుగైన విద్యుత్ సరఫరా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని పాత కొత్త ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన విద్యుత్ సరఫరాపై గురువారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులతో గూగుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ సరఫరా విదానాన్ని పరిశీలించుకుని భవిష్యత్‌లో ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సామాన్యులకు సైతం ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎమర్జన్సీ వార్డులు, క్రిటికల్ చైల్డ్ కేర్ సెంటర్లు, ఆపరేషన్ థియేటర్లు, ఐసి రూమ్స్, ఇసిజి, ఎక్స్‌రే, డయాలసీస్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా అవసరం ఉంటుందన్నారు. అత్యవసర విభాగాలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా జరగాలన్నారు. ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌పార్మర్లు, ఫీడర్లు, వైరింగ్ తదితర వాటిని పరిశీలించుకుని అవసరమైతే కొత్త వాటిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరఫరా జరుగుతున్న విద్యుత్, ప్రస్తుత వినియోగాలను అంచనా వేసుకోవాలన్నారు. రాత్రి సమయాలలో రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అంతరాయం లేని విద్యుత్ సరఫరా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. డి వెంకటేష్, ఏపిసిపిడిసిఎల్ ఎస్ఇ మురళికృష్ణ, ఏపియంఎస్ఐడిసి ఇఇలు ఉన్నారు.

### వైఎస్సార్ పింఛను కానుక ఆసరా చేయూత పంపిణీ కార్యక్రమాలు

# పండుగ వాతావరణంలో నిర్వహించాలి







**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ పింఛను కానుక, ఆసరా, చేయూత పంపిణీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమాలను పండుగ వాతావరణం లో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లిలోని వారి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైయస్సార్ పింఛను కానుక, ఆసరా, చేయూత పంపిణీ కార్యక్రమాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమం పై దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో వచ్చే జనవరి 1వ తేదీ నుండి పెంచిన 3000 రూపాయల నెలసరి పింఛన్లు లబ్ధిదారులందరికీ అందజేస్తామన్నారు. పింఛను పంపిణీ కార్యక్రమాన్ని జనవరి 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సంబంధిత శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఒక పండుగ వాతావరణం లో నిర్వహిస్తామన్నారు. అలాగే వచ్చే జనవరి 23వ తేదీన వైయస్సార్ ఆసరా పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ, వార్డు సచివాలయం స్థాయి నుండి మండల డివిజన్ స్థాయి లో అధికారులు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని జనవరి 31వ తేదీ వరకు కొనసాగిస్తామన్నారు. వైయస్సార్ చేయూత కార్యక్రమాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన ప్రారంభించి 45 నుండి 60 సంవత్సరాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు 75 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం విజయవాడలో వచ్చే ఏడాది జనవరి 19వ తేదీన ఆవిష్కరిస్తున్న సందర్భంగా జిల్లాలో గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో 5 మంది చొప్పున ఎస్సీలను ఎంపిక చేసి విజయవాడకు పంపించడం జరుగుతుందన్నారు. ఆ రోజున అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఎస్సీ కాలనీలలో సామాజిక న్యాయం ఏ విధంగా జరిగింది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి తదితర అంశాల పైన ప్రజలందరికీ వివరించడం జరుగుతుందన్నారు. అనంతరం మాజీ మంత్రి మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్, కార్పొరేటర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు తదితర ఎన్నిక కాబడిన ప్రతి స్థాయిలోని ప్రజాప్రతినిధులు అందరూ కార్యక్ర మాల్లో పాల్గొనేందుకు సన్నద్ధంకావాలని ఆదేశించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నెలవారి పింఛన్ 3వేల రూపాయల వరకు పెంచుకుంటూ పోతామని చెప్పిన విధంగా జనవరి ఒకటో తేదీ నుండి 3వేల రూపాయలు పింఛన్లు వృద్ధులు, వితంతువులు, చేనేత కల్లుగీత కార్మికులు ఒంటరి మహిళలు మత్స్యకారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో కొత్తగా 5 వేల మందికి పైబడి లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు అవుతున్నాయన్నారు. అలాగే గతంలో స్వయం సహాయక సంఘాల అక్క చెల్లెమ్మలు 2019 ఏప్రిల్ 11వ తేదీ నాటికి బకాయి పడిన 25,570 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు తిరిగి చెల్లింపు లో భాగంగా వైయస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడతగా 6,394.83 కోట్ల రూపాయలను సంబంధిత డ్వాక్రా సంఘాల పొదుపు ఖాతాలకు వచ్చే జనవరి 23వ తేదీన జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 79 లక్షల మంది డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు లబ్ధి చేకూరుతుందన్నారు.

ఆ ప్రకారం జిల్లాలో 3,12 981 మంది లబ్ధిదారులకు 292.15 కోట్ల రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. రాజ్యాంగ నిర్మాత సామాజిక సమతుల్యత, అస్పృశ్యత నివారణ, కులమతాల వ్యత్యాసం తొలగింపుకు, కుల రహిత సమాజం నెలకొల్పుటకు పాటుపడిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల నిలువెత్తు విగ్రహంతో స్మృతి వనం ప్రపంచానికే తలమానికంగా విజయవాడ నడిబొడ్డున స్వరాజ్ మైదానంలో 18.81 ఎకరాలలో 404.35 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించడం జరిగిందని, ఆ విగ్రహాన్ని వచ్చే జనవరి 19వ తేదీన ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఆ విగ్రహం సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా నిలుస్తుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పామర్రు అవనిగడ్డ శాసనసభ్యులు అనిల్ కుమార్ కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర పోటీలు పరిశీలన





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ గురువారం ఉదయం ఇంద్ర గాంధీ మున్సిపల్ స్టేడియం లో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పురోగతిని పరిశీలించారు. ఆటల పోటీలు సజావుగా నడుస్తున్నాయా లేదా, ఎన్ని మ్యాచులు జరుగుతున్నాయి ఇంకా ఎన్ని మ్యాచ్లు జరగాల్సిన అవసరం ఉంది వాటికి కావాల్సిన సదుపాయాలు కల్పిస్తున్నారు లేదా అన్న వాటి గురించి పరిశీలించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలలో ఎటు వంటి లోపం లేకుండా నిర్వహించాలని పోటీలు జరిగేటప్పుడు క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందు లు లేకుండా చూసుకోవాలని సక్రమంగా షెడ్యూ ల్ ప్రకారం ప్రతి మ్యాచ్ నిర్వహించాలని ఎప్పటి కప్పుడు నిర్వహించిన మ్యాచ్ల నివేదికను నిరంతరం సమర్పించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడదామాంధ్ర పోటీలలో కోకో, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ పోటీలు సజావుగా నిర్వహించాలని, ఒక పోటీ జరుగుతున్న సమయంలో మరో పోటీ నిర్వహించడానికి కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులు, ఆఫీసర్లు నిరంతరం గ్రౌండ్‌లో ఉండి ఆటల పోటీలను పర్యావేక్షిస్తూ ఉండాలని గ్రౌండ్ ఇంచార్జ్, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.





## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### మరో ఇద్దరికి గాయాలు

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలంలోని మల్లాయిపాలెం వద్ద కారు, బైక్ ఢీ కొన్న సంఘటనలో ఒక యువకుడు మృతిచెందగా మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కె. రాంబాబు అనే వ్యక్తి కారులో వెళ్తూ మల్లాయిపాలెం వద్ద బైక్ ను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న షేక్ సుభానీ(30) తోపాటు అశోక్ అనే యువకులు తీవ్రంగా గాయపడ్డారు. కారులో ఉన్న రాంబాబుకు సైతం గాయపడటంతో గుడివాడలోని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ సుభానీ మృతిచెందాడు. మిగిలిన ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు గుడివాడ రూరల్ పోలీసులు తెలిపారు.

# వికలాంగులకు సేవ చేయాలని ప్రతి ఒక్కరూ సంకల్పంతో ముందుకు సాగాలి



పొన్నూరు మేజర్ న్యూస్ : దివ్యాంగులకు సేవ చేయటంలో మదర్ థెరిస్సా ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 64 అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలుస్థానిక డాన్ బాస్కో ఆశ్రమం నందు వికలాంగుల పోరాట సమితి జాతీయ మహిళా అధ్యక్షురాలు కొల్లి మాధవి అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరికి తీసి పోరని అందరితో సమానమైన హక్కులను అనుభవించే అధికారం వారికి ఉన్నదని వారికి అవసరమైన సదుపా యాలు కల్పిం చాల్సిన బాధ్యత ప్రభు త్వాల పై ఉన్నదని ఆయన పేర్కొ న్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న డాక్టర్ టి రాజారావు మాట్లాడుతూ వికలాంగుల సేవ విశ్వ మానవ సేవ అని ఆయన పేర్కొన్నారు. వికలాం గులకు ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయన్నారు. వికలా ంగులు వారి హక్కుల సాధనకు ఉమ్మడిగా పోరా టం సాగించాలన్నారు. మరొక విశిష్ట అతిథిగా పాల్గొన్న రావూరి యువసేన అధ్యక్షులు రాఘవేంద్ర మాట్లాడుతూ దివ్యాంగులను భగవంతుడే సృష్టించినందున వారిని దైవ స్వరూపాలుగా భావించి వారికి సేవ చేయాలన్నారు. దివ్యాంగుల సేవకై ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. జాతీయ మహిళా అధ్యక్షురాలు కొల్లి మాధవి మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులను కేటాయించి వారి సంక్షేమానికి ఖర్చు చేయాలన్నారు. కేక్ కట్ చేసి దివ్యాంగులకు పంచడం జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమానికి ముందుకు వచ్చిన డాక్టర్ పి రాజారావు చుండూరు శ్రీనివాసులు కొండపనేని జగదీష్ రావూరి రాఘవేంద్ర , తోట ఉదయ్ కిరణ్, వెలగం రాంబాబు రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాస్ తదితరులను ఘనంగా శాలువా బొకేలతో పూలమాలతో సత్కరించారు. దాతలు అందజేసిన 200 దుప్పట్లు 300 మందికి భోజనాలు వికలాంగులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెఎన్పిఎస్ నాయకులు తోడేటి శ్రీనివాస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి పొన్నూరు అధ్యక్షులు కోగంటి రామకృష్ణ చిట్టినేని సుబ్బారావు శ్రీను ఏ భాను, ఆకుల సూర్యనారాయణ ,జి ఆదిశేషు, పీ శ్రీనివాస్ రెడ్డి ,కె వెంకటరెడ్డి, జి లక్ష్మణ్ ,షేక్ ఖాజా నాయక్, జి దుర్గా, డి ఉదయ్ కిరణ్,చిలకా విజయ్, పసుపులేటి కిరణ్ కుమార్, తోట ఫణి, పి కృష్ణారావు ,పిన్నమనేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తాడిబోయిన మహేష్ యాదవ్ రూపొందించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మంగళగిరి , మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ నాయకులు తాడిబోయిన మహేష్ యాదవ్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను టీడీపీ నాయ కులు ఆవిష్కరించారు. గురువారం సాయంత్రం మంగళగిరి పార్టీ కార్యాల యం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ టీడీపీ నాయ కులు తాడిబోయిన మహేష్ యాదవ్ రూపొం దించిన మూడు రకాల క్యాలెండర్లను ఆవిష్కరిం చారు. క్యాలెండర్లను అందంగా అర్థవంతంగా రూపొందించిన మహేష్ యాదవ్ ను ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అభినందించారు. అనంతరం పార్టీ కార్యకర్తలందరికీ ఈ క్యాలెండర్లను పంపిణీ చేసి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, తోట పార్థసారథి, వల్లభనేని వెంకట్రావు, కేసంనేని శ్రీఅనిత, అమరా సుబ్బారావు, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, తాళ్ళ అశోక్ యాదవ్, జవ్వాది కిరణ్ చంద్, అబ్దుల్ మజీద్, ఇట్టా పెంచలయ్య, గోర్ల వేణుగోపాల్ రెడ్డి(7రెడ్డి), కొప్పుల మధుబాబు, మన్నం అశోక్, షేక్ ఖాసీంబాబు, దాసరి సునీల్, తిరువీధుల సతీష్, దేవరపల్లి మహేష్, రెంటపల్లి రాజేష్, కంచర్ల దుర్గాప్రసాద్, గండికోట గంగాధర్, జలాది సందీప్, గుద్దంటి నాగేశ్వరరావు, ఉద్దంటి ధనూజ్, షేక్ అమీర్, కొమర బచ్చయ్య, తురకా దుర్గారావు, కుర్రా పుల్లారావు, షేక్ ఆరిఫ్, వంగర హనుమా, షేక్ జానీ, గడవర్తి నాగేశ్వరావు, కానుళ్ల బుజ్జి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



మంగళగిరి, మేజర్ న్యూస్: జనవరి 23న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో వచ్చే నెల జనవరి 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్ విశేషాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గ తెలుగుయువత ఆధ్వర్యంలో గురువారం టీడీపీ కార్యాలయం, ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రతిభ గల క్రికెటర్లు వెలుగులోకి రావడానికి ఇలాంటి లీగ్‌లు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ప్రీమియర్ లీగ్ పోటీలను అద్భుతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతి రూ. 2 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. లక్ష, తృతీయ బహుమతి రూ. 50 వేలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు జనవరి 4వ తేదీ లోపు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. మరెన్ని వివరాలకు 98664 83147, 83676 08888 నెంబర్లకు కాల్ చేసి టోర్నమెంట్ కు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చున్నారు. లీగ్‌లో మొత్తం 64 జట్టులు పాల్గొంటాయన్నారు. మొదటిగా వచ్చిన 64 టీమ్ లకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని నందం అబద్దయ్య తెలియజేశారు. ఎంట్రీ ఫీజు లేదన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వారు మాత్రమే పాల్గొనుటకు అర్హులు. మొత్తం 15 మంది ఆధార్ కార్డు మరియు లేటెస్ట్ ఫోటోను మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయములో అందజేయాలన్నారు. ప్రతి మ్యాచ్ కు గంటకు ముందు టోర్నమెంట్ ఆర్గనైజర్లకు మీ యొక్క టీమ్ మొత్తం రిపోర్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, తోట పార్థసారథి, వల్లభనేని వెంకట్రావు, కేసంనేని శ్రీఅనిత, అమరా సుబ్బారావు, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, తాళ్ళ అశోక్ యాదవ్, జవ్వాది కిరణ్ చంద్, అబ్దుల్ మజీద్, ఇట్టా పెంచలయ్య, గోర్ల వేణుగోపాల్ రెడ్డి(7రెడ్డి), కొప్పుల మధుబాబు, మన్నం అశోక్, షేక్ ఖాసీంబాబు, దాసరి సునీల్, తిరువీధుల సతీష్, దేవరపల్లి మహేష్, రెంటపల్లి రాజేష్, కంచర్ల దుర్గాప్రసాద్, గండికోట గంగాధర్, జలాది సందీప్, గుద్దంటి నాగేశ్వరరావు, ఉద్దంటి ధనూజ్, షేక్ అమీర్, కొమర బచ్చయ్య, తురకా దుర్గారావు, కుర్రా పుల్లారావు, షేక్ ఆరిఫ్, వంగర హనుమా, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



పొన్నూరు మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండవ ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమయ్యాయి. అంబేద్కర్ యూత్ పాత వారి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ పోటీలను పట్టణ ఎస్ ఐ హాషీమ్ ప్రారంభించారు. ఈ పోటీలు మొత్తం మూడు రోజులు నిర్వహించనున్నారు. మొదటి బహుమతి 40,000, రెండవ బహుమతి 30,000, మూడవ బహుమతి 20,000, నాల్గవ బహుమతి 15,000, ఐదవ బహుమతి 10,000. చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 40టీములుపాల్గొననున్నాయన్నారు . ఈనెల 30 న శనివారం బహుమతి ప్రదానం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# బీసీ సంక్షేమానికి టీడీపీ పెద్ద పీట: బూర్ల



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని బీసీలకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుందని... వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు స్పష్టం చేశారు. గుంటూరు రూరల్ మండలం దాసుపాలెం గ్రామంలో గురువారం 'బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా రామాంజనేయులు మాట్లాడుతూ... మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీలు పార్టీగా పేరు పొందినట్లు చెప్పారు. ప్రస్తుతం వైయస్సార్ పార్టీ బీసీల ఓట్లు కోసం కల్లబొల్లి మాటలు చెబుతుందని విమర్శించారు. వైసిపి మాటల ప్రభుత్వం మాత్రమేనని.... చేతల ప్రభుత్వం కాదని పేర్కొన్నారు. టిడిపి అంటేనే చేతల ప్రభుత్వమని అనేకసార్లు రుజువైనట్లు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం బీసీల సంక్షేమానికి ఎలాంటి నిధులు కేటాయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు నమ్మకమైన పార్టీ ఒక తెలుగుదేశం పార్టీయేనని... వచ్చే ఎన్నికల్లో జనసేన – టిడిపి కలిసి పోటీ చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో టిడిపి జనసేన పార్టీల మండల అధ్యక్షులు లీలా మల్లికార్జున రావు, గంధం సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు పూర్ణ, బీసీ సెల్ నాయకులు బ్రహ్మయ్య, టిడిపి నాయకులు శ్రీనివాస్ రావు, బిక్షాలరావు, రమేష్, అహ్మద్, కృష్ణారెడ్డి గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల గోడౌను పరిశీలించిన అధికారులు



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా గురువారం సాయంత్రం గుంటూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తనిఖీ చేసారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే.చంద్ర శేఖర రావు, గుంటూరు ఆర్డీవో శ్రీకర్, గుంటూరు పశ్చిమ మండల తహాశీల్దార్ సాంబశివరావు, టిడిపి పార్టీ నుండి ఎన్.ఓంకార్, సిపిఎం నుండి కృష్ణ కాంత్, బిఎస్పి సిహెచ్ వాసు, బిజెపి నుండి రాచమల్లు వెంకట భాస్కర్ రావు, వైయస్ఆర్ సిపి నుండి ఎ.జోసెఫ్ కుమార్, కాంగ్రెస్స్ పార్టీ నుండి బి.సునీల్, ఎలక్షన్ సెక్షన్ పర్యవేక్షకులు ఆదినారాయణ మూర్తి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.